



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 210 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 6 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 210 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 6 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు


**ఎన్టీఆర్ జిల్లాలో చంద్రబాబు పర్యటన**

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి హాజరు**

**అనంతరం మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొన్న వైనం**







పెన్ పవర్ డెస్క్: జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. "రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చాం"

"గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా,

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు



- షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకోవాల్సిన పవన్
- సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలను సమర్పించాల్సిన డిప్యూటీ సీఎం
- పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం

వివరాలు 2లో..

## జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

- జగన్ పై షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారన్న వేంపల్లి
- షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని వ్యాఖ్య
- డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శ

వివరాలు 2లో..



## టీటీడీ ఛైర్మన్ కు బండి సంజయ్ లేఖ

- కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి 2023లో అనుమతి లభించిందన్న సంజయ్
- 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని వెల్లడి
- ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విన్నపం




పెన్ పవర్ డెస్క్:టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోని అనేక దేశాలయాను

వివరాలు 2లో..

## RSS నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే

**రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**



పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్?గా మారింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లును పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాస్తోందని.. రాజ్యాంగానికి విరుద్ధమని ప్రతిపక్షాలు ముక్త కంఠంతో విమర్శిస్తున్నాయి. ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, మహ్మద్ జావేద్ మరో అడుగు ముందుకేసి

వివరాలు 2లో..

## ఇది కాలం తెచ్చిన కరవు కాదు

- యాదాద్రి జిల్లాలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన కవిత
- చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోయాయని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతులను వేధిస్తున్న అసమర్థ ప్రభుత్వం అని విమ ర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎండిన పంట పొలాలను కవిత పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. తన పర్యటనపై ఎక్స్ వేదికగా కవిత స్పందిస్తూ... ఇది కాలం తెచ్చిన కరవు కాదని... కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరవు అని మండిపడ్డారు. వలిగొండ

వివరాలు 2లో..

## పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన...

### టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య తోపులాట

- పిఠాపురం నియోజకవర్గంలో నాగబాబు పర్యటన
- నాగబాబు పర్యటన సందర్భంగా టీడీపీ, జనసేన పోటాపోటీ నినాదాలు
- వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణుల అసంతృప్తి



వివరాలు 2లో..

## విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

- వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసిన కలెక్టర్ హరీన్‌ధీర
- 2 వారాల సమయం ఇచ్చి, స్టూడియో యాజమాన్యం వివరణ తర్వాత తదుపరి చర్యలు
- గతంలో స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా భూమి కేటాయింపు
- అందులో హౌసింగ్ లేఅవుట్ చేయాలని స్టూడియో యాజమాన్యం ప్రతిపాదన
- ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడి

పెన్ పవర్ డెస్క్:వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ హరీన్‌ధీర తెలిపారు. రెండు వారాల సమయం ఇచ్చి, వారి వివరణ తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో చిత్ర పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం 34 ఎకరాలకు పైగా

వివరాలు 2లో..




## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

- ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం
- మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ'
- ప్రధాని మోదీకి అందజేసిన అధ్యక్షుడు అనుర కుమార
- మూడు రోజుల పర్యటన కోసం శ్రీలంక వెళ్లిన ప్రధాని మోదీ

పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీకి శ్రీలకంలో అరుదైన గౌరవం దక్కింది. శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'తో అక్కడి ప్రభుత్వం సత్కరించింది.ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసినందుకు ప్రధాని మోదీకి ఈ అత్యున్నత పౌర పురస్కారం లభించింది.శ్రీలంక అత్యున్నత పౌర పురస్కారం మిత్ర విభూషణ పతకాన్ని అందుకున్న తర్వాత ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం చేశారు. ఈ సత్కారానికి శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకేకు ప్రజలకు ఆయన థ్యాంక్స్ చెప్పారు. థాయిలాండ్ పర్యటన అనంతరం శ్రీలంకలో పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ. ఇరుదేశాల మధ్య స్నేహం, సరస్పర సహకారం గురించి శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర కుమార

వివరాలు 2లో..



## బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

**మావోయిస్టులకు అమిత్ షా కీలక పిలుపు**



- బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్న అమిత్ షా
- 2026 మార్చి నాటికి నక్సల్స్ సమస్య అంతమవుతుందన్న అమిత్ షా
- ఆయుధాలు పట్టుకొని గిరిజనుల అభివృద్ధిని ఆపలేరన్న కేంద్ర మంత్రి

పెన్ పవర్ డెస్క్: భద్రతా దళాల చేతిలో వరుస ఎదురుదెబ్బలు తింటోన్న మావోయిస్టులకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక పిలుపునిచ్చారు. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలి.. జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. శనివారం (ఏప్రిల్ 5) ఛత్తీస్ గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో అమిత్ షా పర్యటించారు. ఈ సందర్భంగా దంతేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రతా దళాల ఉన్నతాధికారులతో అమిత్ షా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# నక్సల్స్ శాంతి మంత్రం

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న గాలింపు చర్యలతో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి చివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) డిమాండ్ చేసింది.ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జినోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది.ఈ లేఖకు చత్తీస్‌గఢ్ సిఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా చత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేథ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి.నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు.ఇవన్నీ ఒకవైపు సాగిస్తూనే నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఎటిఎంల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 2004–2014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు.1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్ష్యంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ చత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీలు వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు.మావోయిస్టులతో ప్రభుత్వ చర్చల విషయం ఎన్నోసార్లు వినిపించినా, అది పెద్ద స్థాయిలో కార్యరూపం దాల్చింది మాత్రం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో.వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం – మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. 2004 అక్టోబర్ 15 నుంచి 18 వరకు చర్చలు జరిగాయి.ఈ చర్చలకు ముందే, పీపుల్స్ వార్ గ్రూపు మిగిలిన సంస్థలతో కలసి భారత కమ్యూనిస్టు పార్టీ ? మావోయిస్టుగా అవతరించింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బయటి ప్రపంచంలోకి వచ్చిన మావోయిస్టులు, హైదరాబాద్‌లోని మంజీరా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో బస చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ భవనంలో చర్చలు జరిగాయి.ప్రభుత్వంతో పాటు విరసం నాయకులు వరవరరావు, కళ్యాణ రావు వంటి వారు ఈ చర్చలు కార్యరూపం దాల్చడానికి కృషి చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ వంటి వారు మధ్యవర్తిత్వంలో కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ తరఫున రామకృష్ణ, సుధాకర్, గణేశ్, జనశక్తి నుంచి అమర్, రియాజ్ వంటి వారు ఈ చర్చల్లో పాల్గొన్నారు.ప్రభుత్వం తరఫున అప్పటి హోం మంత్రి జానా రెడ్డి సహా 8 మంది బృందం చర్చల్లో పాల్గొంది. భూమి లేని వారికి భూమి పంపిణీపై ప్రధానంగా అప్పటి చర్చలు సాగాయి. చర్చలు సానుకూలంగా జరిగాయని, మళ్లీ చర్చలు జరుపుతామని మొదట్లో ప్రకటించినా, మొత్తంగా ఆ చర్చలు సఫలం కాలేదు.2005 జనవరి 17న తాము చర్చల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది మావోయిస్టు పార్టీ. 2004 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో మావోయిస్టుల ఏరివేతను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలా చురుగ్గా చేపట్టిందో, ఈ చర్చల విఫలం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే మావోయిస్టుల ఏరివేతను కొనసాగించింది తరువాత కూడా ఈ చర్చల అంశం చర్చకు వస్తూనే ఉంది. అనేకసార్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి, మావోయిస్టుల నుంచి కూడా శాంతి చర్చలకు సిద్ధమే అనే ప్రకటనలు ఇవ్వడం, దానికి మావోయిస్టులు షరతులు పెట్టడం సాధారణం అయింది.కొన్నిసార్లు ప్రభుత్వం తరఫున వచ్చిన ప్రకటనలు మోసపూరితమైనవిగా మావోయిస్టులు ప్రకటించిన సందర్భాలున్నాయి. కానీ, ఏదీ పక్కాగా ముందుకు వెళ్లలేదు. లేఖలకే పరిమితమైంది.ఇప్పుడు తాజాగా ఈ చర్చల అంశం మరోసారి ముందుకొచ్చింది. నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టులు)తో చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ తెలిపారు. అయితే మావోయిస్టుల లేఖ ప్రామాణికతను ఇంకా ధృవీకరించాల్సి ఉందని మీడియాకు చెప్పినట్టు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క బుల్లెట్ కూడా పేల్చాలని అనుకోవడం లేదని, అందుకే పునరావాస విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామని మరోసారి చెప్పదలుచుకున్నాను. చాలా మంది (నక్సల్స్) లొంగిపోయారని, వారి జీవితాలను సుస్థిరంగా ఉంచే ప్రయత్నంతో పునరావాసం కల్పిస్తున్నారని చెప్పారు.పోలీసు శిబిరాల ఏర్పాటును ఆపాలని మావోయిస్టులు కోరుతున్నారు. ప్రభుత్వం పోలీసు శిబిరాలు ఏర్పాటు చేయడం ఆపేస్తే యుద్ధాన్ని విరమిస్తామని మావోయిస్టులు చెబుతున్నారు. మీరు విరామం ఇవ్వాలనుకుంటున్న ఈ యుద్ధం లాంటి పరిస్థితి ఏమిటి? యుద్ధ వాతావరణం లేదు... మీరు (మావోయిస్టు) నిజంగా చర్చ కోరితే మేం సిద్ధంగా ఉన్నాం. చర్చల కోసం మీరు ఒక వ్యక్తిని లేదా కమిటీని పంపవచ్చు లేదా మీకు నచ్చిన ఛానల్‌ను ఎంచుకోవచ్చు" అని ఆయన అన్నారు.ప్రభుత్వ పథకాలపైనే దృష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం దీనికి ఉదాహరణ. అలాగే నక్సల్స్ పేరుతో దొరికినవారందరినీ పిట్టల్లా కాల్చి చంపినంత మాత్రాన విప్లవ ఉద్యమాలు ఆగిపోవు, అన్యాయాలు, అక్రమాలు ఎక్కడ జరిగినా ఎదిరించడానికి పోరాటాలు సాగుతూనే ఉంటాయి. బాధితులు, దీనులు, అణగారిన ప్రజలు తమ తరఫున పోరాడే వారికి ఆశ్రయం కల్పిస్తూనే ఉంటారు. విప్లవ భావజాలంతో మళ్లీ మళ్లీ చైతన్యవంతులవుతూనే ఉంటారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పరిశీలిస్తేనే శాంతికి మార్గం ఏర్పడుతుంది

# ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు

- మొదటి పేజీ తరువాయి

15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

### కొందరు గుర్తింపు, గౌరవం కావాలనుకుంటారు... కానీ!: సీఎం చంద్రబాబు

సమాజానికి ఏదైనా మంచి చేసినప్పుడు తృప్తి కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుర్తింపు, గౌరవం కావాలని కొందరు అనుకుంటుంటారు... డబ్బుతో ఎప్పుడూ గౌరవం రాదు... సమాజానికి మంచిపని చేస్తేనే గౌరవం, గుర్తింపు లభిస్తుంది... అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం ముప్పాళ్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ముగిసిన అనంతరం చంద్రబాబు మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రామంలో 41 పేద కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజా వేదిక సభలో బంగారు కుటుంబ సభ్యుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్గదర్శి గోగినేని రవిచంద్రను సన్మానించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

### ప్రపంచంలోనే అద్భుత కార్యక్రమం పీ4

'మార్గదర్శి-బంగారు కటుంబం' ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. కొందరు తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది.

భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేధావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దారు... అని సీఎం వివరించారు.

### పేద పిల్లలు పైకి ఎదగాలి

స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ అయినా, ఎన్టీఆర్, మోదీ, నేను చిన్న కుటుంబాల్లోనే పుట్టాం. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అంచలంచెలుగా ఎదిగాం. మీ పిల్లలు కూడా ఇదే విధంగా పైకి రావాలి. అందుకే ఈ పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పేద కుటుంబాలను పేదరికం నుంచి పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ పీ4 తెచ్చాం. ఈ గ్రామంలో గుర్తించిన 41 బంగారు కుటుంబాలతో పాటు ఎవరైనా బంగారు కటుంబంలో చేరే వారికి అవకాశం కల్పిస్తాం. బాగా చేసిన మార్గాదర్శులను గౌరవించి, సన్మానిస్తాం... అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మార్గదర్శులు మాట్లాడుతూ...

**తోటకూరి శ్రీనివాసరావు, గ్రీన్ వే గ్రూప్ ఆఫ్ కంపెనీ**

పరిటాలలో మేము బ్రిక్స్ ఫ్యాక్టరీ పెట్టాం. జన్మభూమి కార్యక్రమం రూపంలో పీ4 వచ్చింది. మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నాం. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురితో మాట్లాడి నాలుగైదు కటుంబాలు దత్తత తీసుకునేలా చేస్తాం. మాకు దాదాపు 500 కన్సల్టెన్సీలతో సంబంధాలు ఉన్నాయి. డిజిటల్ మార్కెట్‌లో ఈ పీ4 ప్రమోట్ చేస్తాం. ఒక 1000 కుటుంబాలు బంగారు కుటుంబంలో ఎంపికయ్యేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తాను.

**జయేష్ కుమార్ షా, ట్విల్స్ క్లాతింగ్ ఇండియా డైరెక్టర్**

మేం ఈ నేలపై పుట్టి పెరిగాం. మాకు ఈ జన్మభూమి చాలా ఇచ్చింది. వచ్చిన అవకాశాలతో వ్యాపారం చేసి పైకి ఎదిగాం. మాకు ఎంతో ఇచ్చిన ఈ సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యత ఉంది. ఈ పీ4 గురించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చెప్పినప్పుడు చాలా సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. నాకు ఏ బాధ్యత అప్పగించినా తప్పకుండా ముందుకు తీసుకెళ్తాను.

**మధుసూధన్ రావు, కేసీపీ ఇండియా షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధి**

ఈ పీ4 వినూత్న కార్యక్రమం. దేశంలోనే ఇది మొట్టమొదటి కార్యక్రమం. పేదరిక నిర్మూలన కోసం మీరు వేసిన అడుగులో మేం అడుగుల వేస్తాం. ముక్త్యాల గ్రామాన్ని మేం దత్తత తీసుకున్నాం. గ్రామంలో 800 మందికి హెల్త్ కార్డులు అందించాం. ముప్పాలలో వేల్పుల మణెమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. ఆ కుటుంబంలోని విద్యార్థులకు విద్యకు అవసరమైన సాయాన్ని అందిస్తాం.

**వల్లభనేని రామకృష్ణ, అంబా కోచ్ బిల్డర్స్**

మీ స్ఫూర్తితో మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. విద్య, వైద్యానికి సంబంధి కుటుంబ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం.

# RSS నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే

- మొదటి పేజీ తరువాయి

వక్ఫ్ సవరణ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇలా వక్ఫ్ సవరణ బిల్లు అంశం వాడీవేడీగా ఉన్న క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు."భారత దేశంలో అతిపెద్ద భూస్వాములు కాథలిక్ సంస్థలే.. దాదాపు 7 కోట్ల హెక్టార్ల భూమిని ఆ సంస్థలు కలిగి ఉన్నాయి. క్యాథలిక్ సంస్థలు అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయి' అని ఆర్ఎస్ఎస్?కు సంబంధించిన ఆర్గనైజర్ వెబ్?సైట్ కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని లక్ష్యంగా చేసుకుని బీజేపీ దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్?పై రాహుల్ గాంధీ విమర్శలు ఎక్కుపెట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా ముస్లింలపై దాడి చేశారు.. ఇక ఆర్ఆర్ఎస్ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవ సమాజమే కావచ్చని రాహుల్ గాంధీ ఆరోపించారు. "వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడి చేస్తుందని చెప్పా. ఇప్పుడు ఆర్ఎస్ఎస్ మరో వర్గాన్ని (క్రైస్తవ) లక్ష్యంగా చేసుకుంది. దానికి ఆర్గనైజర్ కథనమే ఒక ఉదాహరణ. ఆర్ఎస్ఎస్ క్రైస్తవుల వైపు దృష్టి సారించడానికి

ఎక్కువ సమయం పట్టలేదు. అటువంటి దాడుల నుండి మన ప్రజలను రక్షించే ఏకైక అస్త్రం రాజ్యాంగం. –దానిని రక్షించడం మన సమిష్టి విధి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ చెన్నితల కూడా ఆర్గనైజర్ కథనంపై స్పందించాడు. ఈ కథనాన్ని "దుర్భరమైనది" ఆయన అభివర్ణించాడు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ కాథలిక్ సంస్థల యాజమాన్యంలోని ఆస్తులను నియంత్రించడమేనని ఆరోపించారు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులేనని వక్ఫ్ బిల్లు ఆమోదం సమయంలోనే కాంగ్రెస్ నేతలు, రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు.

# టీటీడీ చైర్మన్ కు బండి సంజయ్ లేఖ

- మొదటి పేజీ తరువాయి

టీటీడీ ఆదుకోవడం గొప్ప విషయమని లేఖలో ఆయన ప్రశంసించారు. దేశ వ్యాప్తంగా ధర్మ ప్రచారం చేయడంతో పాటు, హిందూ దేవాలయాల నిర్మాణానికి టీటీడీ ఎంతో కృషి చేస్తోందని కితాబునిచ్చారు. 2023లో కరీంనగర్ లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని, అదే ఏడాది మే 31న 10 ఎకరాల భూమిలో భూమిపూజ కూడా జరిగిందని బండి సంజయ్ తెలిపారు. అయితే, ఆ తర్వాత ఆలయం నిర్మాణం దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. టీటీడీ నిర్మించే ఆలయం కోసం కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల జిల్లాల భక్తులు కూడా ఎదురు చూస్తున్నారని.... ఆలయ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విశాఖలో రామానాయుడు స్టూడియోకు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

భూమి కేటాయించామని, 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని వారు ప్రతిపాదించారని తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, అందుకే నోటీసులు ఇస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కాగా, రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశించిన ప్రయోజనం కోసం కేటాయించిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం... రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోడియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీసులు జారీ చేశారు.

# బుల్లెట్లు పేల్చే టైమ్ క్లోజ్.. ఇక ఆయుధాలు వదలండి

- మొదటి పేజీ తరువాయి

శాంతి సుస్థిరమైన భారత్ మోడీ సర్కార్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో బుల్లెట్లు పేల్చే టైం అయిపోయిం దని.. మావోయిస్టు సోదరులు ఇక ఆయుధాలు వదిలాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నక్సలైట్ రహిత గ్రామాల అభివృద్ధి కోసం కోటి రూపాయల నిధి కేటాయిస్తామని తెలిపారు. బస్తర్‌లో నక్సలిజం అంతమయ్యే దశలో ఉందని.. 2026 మార్చి నాటికి భారత దేశంలో నక్సలిజాన్ని అంతమొందిస్తామని పునరుద్ఘాటించారు.

"గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారు. 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ జన జీవన స్రవంతిలో కలిశారు. లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నేను మీకు హామీ ఇస్తున్నా. కానీ ఆయుధాలు మోసే మావోయిస్టులను భద్రతా దళాలు తగిన రీతిలో ఎదుర్కొంటాయి. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదు. భవిష్యత్తుకు చిహ్నం" అని హాట్ కామెంట్స్ చేశారు అమిత్ షా. కాగా, 2026 మార్చి నాటికి భారత్?ను నక్సల్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా దళాలు మావోయిస్టుల కంచుకోట దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరుగుతోన్న ఎదురు కాల్పుల్లో నక్సలైట్లకు భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. గడిచిన మూడు నెలల్లోనే దాదాపు 300 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇందులో మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, ఇతర కీలక నేతలు ఉండటం గమనార్హం. చలపతి, సుధాకర్, రేణుక వంటి అగ్ర నాయకుల మరణంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం 'మిత్ర విభూషణ'

- మొదటి పేజీ తరువాయి

దిసానాయకేతో చర్చించారు. రెండు దేశాల మత్స్యకారుల సమస్యలు, పరిష్కారం, ఖైదీలుగా ఉన్న మత్స్యకారుల విడుదల చేయాలని వారి పడవలను అప్పగించాలని ఇరు దేశాల మధ్య ఒప్పందంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గుజరాత్ లోని ఆరావళి పర్వతాల్లో లభించిన పురాతన సాంప్రదాయ వస్తువులను శ్రీలంకకు పంపిస్తున్నట్లు ప్రధానిమోదీ ప్రకటించారు.

# ఇది కాలం తెచ్చిన కరవు కాదు

- మొదటి పేజీ తరువాయి

మండలం టేకులసోమారంలో సాగునీరు అందక చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

దుఃఖంలో ఉన్న రైతులను చూస్తే గుండె తరుక్కుపోయిందని అన్నారు. నీటి నిర్వహణపై అవగాహన లేక పంట పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెట్టిందని విమర్శించారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు.

# పిఠాపురం నియోజకవర్గంలో రెండో రోజు నాగబాబు పర్యటన...

## టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య తోపులాట

పెన్ పవర్ డెస్క్:జనసేన ఎమ్మెల్సీ నాగబాబు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన పర్యటన సందర్భంగా ఇబ్బందికర పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఈరోజు కుమారపురం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు, విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు నిర్మించిన తారు రోడ్డును నాగబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. జై వర్మ, జై టీడీపీ అని టీడీపీ కార్యకర్తలు... జై పవన్ కల్యాణ్, జై జనసేన అంటూ జనసేన కార్యకర్తలు జెండాలు ఊపుతూ నినాదాలు చేశారు. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి అక్కడ ఏర్పడింది. ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్చార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. నిన్న గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ఏర్పాటు సందర్భంగా కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు భారీ బందోబస్తుతో నాగబాబు వచ్చారు. అయినప్పటికీ ఈరోజు కూడా నిన్నటి సీన్ రిపీట్ అయింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది.

# జగన్-షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉంది

పెన్ పవర్ డెస్క్:ఆస్తుల పంపకానికి సంబంధించి వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అనవసర ఆరోపణలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీశ్ రెడ్డి విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఆమెను సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. షర్మిల చెబుతున్న ఆస్తులు దర్యాప్తు సంస్థల ఆధీనంలో ఉన్నాయని చెప్పారు. ఆ ఆస్తుల ఆస్తులు ఇవ్వలేదని షర్మిల అంటున్నారని సతీశ్ రెడ్డి విమర్శించారు. జగన్, షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని చెప్పారు. టీడీపీ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని... ప్రజలను దాన్నుంచి డైవర్ట్ చేయడానికి షర్మిలను చంద్రబాబు తెరపైకి తెచ్చారని విమర్శించారు. చంద్రబాబుకు మేలు చేసేందుకే షర్మిల... జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# పవన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దు

పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం వపన్ కల్యాణ్ భద్రాచలం పర్యటన రద్దయింది. రేపు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణానికి పవన్ హాజరు కావాల్సి ఉంది. హైదరాబాద్ లోని నివాసం నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5 గంటలకు ఆయన భద్రాచలం చేరుకోవాల్సి ఉంది. రాత్రి భద్రాచలంలో బస చేసి, రేపు స్వామి వారి కళ్యాణానికి హాజరై ఏపీ ప్రభుత్వం తరఫున ముత్యాల తలంబ్రాలను సీతారాములకి సమర్పించాల్సి ఉంది. అయితే పవన్ పర్యటన రద్దు అయినట్టు తెలంగాణ ఇంటెలిజెన్స్ డీజీకి సమాచారం అందింది. తన పర్యటన వల్ల భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో పవన్ తన పర్యటనను రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఈ నెల 11న ఒంటిమిట్టలో కోదండరాములవారి కళ్యాణోత్సవం జరగనుంది. ఏపీ ప్రభుత్వం తరఫున స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు.

పెన్ పవర్
ప్రకాశం



## వడ్ల కుప్ప చుట్టూ చేరిన

# వరద నీరు

### సుమారు 10 ఎకరాలపైగా వరి పంట నష్టం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 5**

చంద్రశేఖరపురం మండలంలో కురిసిన ఓ మోస్తరు వర్షానికి పొలాల మీద కోసి ఉన్న వరి పంట నీట మునిగాయి. చుట్టూ పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఓ మోస్తరు వర్షము కురిసినప్పటికీ కళ్ళాల్లో కుప్పలుగా వేసిన దాన్యం చుట్టూ నీరు చేరి వడ్లు కూడా తడిసిపోయాయి. అటవీ ప్రాంత గ్రామమైన విజైలులో పొలాల మీద ఉన్న వరి ఓదెలన్ని తడిసి నీటిలో ముద్దయ్యాయి. గత నాలుగు రోజులుగా గ్రామంలో వరి కోతకు రావడంతో రైతులు కోత కోసి పొలం మీదనే కుప్పలు ఉంచారు. కురిసిన అకాల వర్షానికి కొద్దిపాటి వాగులు రావడంతో పొలాల మీద ఉన్న వరి ఓదెలు మొత్తము కొట్టుకుపోయాయి. తెల్లవారి పొలాల దగ్గరికి వెళ్ళిన రైతులకు పొలం మీద ఓదెలు లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. గ్రామానికి చెందిన కటారు చిన్నలక్ష్మయ్య, భవనాసి సుబ్బరాయుడు, మాదని వెంకటసుబ్బయ్య, నాగిశెట్టి ఆదిలక్ష్మి, జమకాల హుస్సేనయ్య, తదితర రైతులు వరి పంటను కోసి ఓదెలను పొలంపై ఉంచారు. వాగు ఒక్కసారిగారావడంతో కటారు చిన్నలక్ష్మయ్యకు చెందిన పొలంలోని ఓదులన్నీ చెరువు గట్టుకు చేరాయి. దీనితో నోటి కాడికి వచ్చిన పంట పూర్తిగా వాగు పాలు కావడంతో లబోదిబో మంటున్నారు. అరవై సెంట్లకు పైగా పొలంలో వరి పంట వేశానని కనీసం ఒక గింజ కూడా చేతికి రాలేదని వాపోయారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట పండించుకున్నానని, చివరకు నోటి కాడికి వచ్చిన పంటనీటి పాలు కావడంతో కన్నీళ్ల పర్యంతమయ్యారు. భవనాశ సుబ్బరాయుడు రైతు దగ్గర దొర వెంకటేశ్వర్లు అనే రైతు కౌలుకు తీసుకొని పెట్టుబడి పెట్టి వరి పంట సాగు చేశారు. అయితే కోసిన వరి కోసినట్లే చెరువు పాలయింది. పొలంలో కొన్ని ఒడ్లు నిల్వ ఉంచుకున్నారని చుట్టూ నీరు చేరి ధాన్యమంతా తడిసిపోయిందని రైతు దొర వెంకటేశ్వర్లు వాపోయారు. మాదాని వెంకటసుబ్బయ్యకు చెందిన వరి పంట కూడా పూర్తిగా ధ్వంసం అయింది. గ్రామంలో పది ఎకరాలకు పైగా వరి పంట పూర్తిగా దెబ్బతినిపోయింది. డిజిపేట గ్రామంలో వాడలక్ష్మిరెడ్డికి చెందిన మినుము పంట కూడా వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నదని రైతు తెలిపారు. ఆరుగాలం శ్రమించి కష్టపడి పంట పండించుకున్నామని ఒక్కసారిగా అకాల వర్షం తమను నట్టేట ముంచిందని రైతులు వినిపిస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు వరికుప్పలను మరియు పొలమును పరిశీలించి నష్టపరిహారం అందించాలని రైతులు కోరారు.







# లక్ష్యానికి.. తూట్లు?

**నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు**
**కోట్లు వెచ్చించి షెడ్ల నిర్మాణానికి శ్రీకారం**
**కొన్ని గ్రామాల్లో మధ్యలోనే ఆగిపోయిన నిర్మాణ పనులు**



రోడ్డు పక్కనే చెత్తాచెదారం

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 5**

దశాబ్ద కాలంగా స్వచ్ఛ భారత్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి గ్రామం వరకు కార్యక్రమాలను చేపడుతోంది. లక్ష్య సాధన దిశగా అవి అమలు కావడం లేదు. చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా పడి ఉంటున్నాయి. లక్ష్యం ఆరోగ్య భారత్ నిర్మాణానికి స్వచ్ఛభారత్ మిషన్ ను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో సదస్సులు, ర్యాలీలు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇలా అన్ని ప్రాంతాల్లో పారిశు ద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కానీ అవన్ని పబ్లిసిటీ కోసమేనని ఇక్కడి యంత్రాంగం రుజువు చేస్తోంది. గ్రామాల్లో వెలువడే చెత్తాచెదారం రహదారుల వెంట వేయకుండా షెడ్ల నిర్మాణం చేసి తద్వారా తడి పొడి చెత్త విడివిడిగా వేరుచేసి పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వ పాలనలోనే ప్రారంభమైన వీటి నిర్మాణం కొన్ని గ్రామాలలో పూర్తి చేసుకోగా మరి కొన్ని గ్రామాలలో మద్యలోనే నిలిచిపోయాయి. ప్రభుత్వం మారడంతో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ పనులు నిలిపివేసారా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోంది. మరి గాంధీ జయంతి వరకు పక్షొక్షవాలను కేంద్రంతో కలిసి రాష్ట్రం నిర్వహించింది. ఇక్కడా అక్కడా కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అయినా షెడ్ల నిర్మాణం పూర్తి అయిన గ్రామాల్లో కూడా ఏ ఒక్క షెడ్లోనూ వర్మీ కంపోస్ట్ తయారు చేసిన దాఖలాలు కనిపించడం లేదు.. ప్రభుత్వం షెడ్డు నిర్మాణం వాటి వినియోగంపై ఆరా తీసినప్పుడు మాత్రమే మండల స్థాయి అధికారులు పరిశీలన చేపడుతున్నారు. దీనికి కారణంగా పలు గ్రామాలలో షెడ్లు ఉన్నా రహదారుల వెంట చెత్తాచెదారం వేయకతప్పటం లేదు. గతంలో మండలంలో చెత్త సేకరణ అంతంత మాత్రంగానే జరుగుతుండేది .. ఇప్పుడు అది కూడా కనబడటం లేదు. సంపద కేంద్రాలు పనిచేయకపోవడం వల్ల రోడ్లపక్కనే చెత్త పోస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో దుర్వాస వెలు వడుతుంది. ప్రజలు ఇబ్బందులకు గురవుతు న్నారు. దోమలు పెరిగి అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. వాతావరణం కలుషితమౌతోందని చెబుతున్నారు.

# శభాష్ పోలీస్

**- ఎమ్మెల్యే ఏలూరి ప్రశంసలు**
**- చోరీ కేసు 24 గంటలు చేదించారని కితాబు**
**- ఇంకొల్లు పోలీసుల పనితీరు అమోఘం**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 05**

బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు. ఇంకొల్లు పట్టణానికి చెందిన జాగర్లమూడి శివ ప్రసాద్ తండ్రి హరిబాబు, ఇంట్లో జరిగిన చోరీ కేసును 24 గంటలలోనే ఛేదించి అద్భుత పని తీరు కనబరిచారని, పోలీసులు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏప్రిల్ 3వ తేది అర్ధరాత్రి సమయంలో 75 లక్షల చోరీ జరిగిందన్నారు. దీనిలో రూ. 55,50,000/- నగదు రూ.20,00,000/- విలువ గల 24 సవర్లు బంగారు ఆభరణాల చోరీ కేసును జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో 24 గంటలలోనే ఇంకొల్లు పోలీసులు ఛేదించి అంతర్ రాష్ట్ర ముద్దాయిని అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీన చేసుకున్నారని ఇది పోలీసుల పనితీరుకు నిదర్శనం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం ప్రజల ఆస్తులను కాపాడడంలో పోలీసులు పనితీరు అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు.

**అభినందనలు...:** బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసును సవాలుగా తీసుకొని నేరం జరిగిన 24 గంటలలోనే అరెస్టు చేసి అతని వద్ద నుండి



చోరీ సొత్తు రికవరీలో ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు. చీరాల డిఎస్పీ మహమ్మద్ మోయిన్, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి. రమణయ్య, ఇంకొల్లు సబ్ ఇన్స్పెక్టర్ జి.సురేష్, ఇంకొల్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది జి.వీర్రాజు, కె.హరిచంద్ర నాయక్, జికెవి. సుబ్బారావు, ఏ.ముకేష్ వర్మ, కె.పనిత్ కుమార్, యన్.శరత్ బాబు లను ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందించారు.

## మాలకొండలో వసతులపై

# అధికారులతో సమీక్ష

**అభివృద్ధి పనులు పరిశీలన**
**భోజన సదుపాయాలపై**
**భక్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి**

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 5**

మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు . శనివారం ఆయన మాలకొండ లో వెలిసియున్న నృసింహ స్వామిని దర్శించుకోని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు అందుతున్న వసతులపై ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలని, నాణ్యతతో కూడిన ప్రసాదాన్ని భక్తులకు అందించాలని, అన్నదాన ప్రసాద కేంద్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు. అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే గారు పలు సూచనలు చేశారు. కొండ దిగువ భాగంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతి రూము లను పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణ మరియు నీటి సౌకర్యాలను ఎలా ఉన్నాయని భక్తులను అడిగి తెలుసుకున్నారు.. గోవుల కోసం ఏర్పాటు చేసిన గోశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్





బాబు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మరియు నాయకులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 5**

స్వాతంత్ర సమరయోధుడు భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు చంద్రశేఖరపురం టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు మరియు టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని భోజ్పూర్ జిల్లా చాంద్వా అను గ్రామంలో పేద రైతు కుటుంబానికి చెందిన శోభిరామ్ వసంతి దేవి దంపతులకు 1908వ సంవత్సరంలో ఏప్రిల్ నెల 5వ తేదీన జన్మించారు. భారతదేశానికి మరియు మనందరికీ గర్వకారణంగా నిలిచిన గొప్ప వ్యక్తుల్లో అతను ఒకరిని చెప్పుకోవడానికి ఎలాంటి సంకోసం లేదని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి మరియు ప్రముఖ రాజకీయ నాయకుడు మరియు సామాజిక సంస్కర్త భారతదేశ చరిత్రలో ఒక మనోహరమైన వ్యక్తి, సామాజిక న్యాయం కోసం మరియు సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. జగ్జీవన్ రామ్ భారతదేశ చరిత్రలో ఎదురులేని నాయకుడిగా అంచలంచలుగా ఎదిగి రాజకీయాల్లో 50 సంవత్సరాలు ఏకధాటిగా పార్లమెంటు సభ్యుడుగా 1946 నుండి 1952 వరకు పనిచేసి కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు 1966 నుండి 1967లో కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా, 1970 నుండి 74 వరకు రక్షణ మంత్రిగా, 1977 నుండి 1979 వరకు ఉప ప్రధానిగా పనిచేశారని తెలిపారు. 1936 నుండి 1986 వరకు పార్లమెంటు సభ్యునిగా నిరంతరాయంగా గెలుస్తూ ప్రపంచ రికార్డు సాధించారని అన్నారు. 1986 సంవత్సరం మరణించే వరకు వరకు పార్లమెంటులో పనిచేయడం చాలా గొప్ప విశేషం, జగ్జీవన్ 1931 వ సంవత్సరంలో సైన్స్ డిగ్రీ పొందినప్పటికీ సామాజిక కార్యక్రమాల పట్ల మక్కువ ఉండేదని అది నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టిని ఆకర్షించిన సందర్భంలో అతను రాజకీయాల్లోకి వెళ్ళుటకు మార్గం సుగమయిందని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ చాలా ఉత్సాహంగా పాల్గొనేవారని సామాజిక సమానత్వం పై అందర్నీ చైతన్యపరిచేందుకు 1934వ సంవత్సరంలో ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేయడం మరో గొప్ప విషయం. దేశాభివృద్ధి ద్యేయంగా నిరంతరం దేశం కోసం దేశ ప్రజల ఉన్నతి కోసం సమ సమాజ స్థాపన కోసం చేసిన కృషి మనందరికీ ఆదర్శనీయమన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తుల జయంతి వేడుకలు జరుపుకొనే అవకాశం భారతీయులుగా మనకు అవకాశం కలిగినందుకు గర్వించదగిన విషయమని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనందరం వారి యొక్క ఆశయాలను కొనసాగించే విధంగా వారిని ఆదర్శనీయంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు యన్. సి. మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు, కోనంగి వెంకట కొండయ్య, ధనెంకుల నాగరాజు, సత్యము మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# శ్యామల కాశిరెడ్డి సేవలు అభినందనీయం

### – శాసనసభ్యులు ఉగ్ర





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 5**

ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి సేవలు ఎంతో అభినందనీయమని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహరెడ్డి కొనియాడారు. శనివారం పట్టణంలో శ్రీశ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సమీపమున, చర్చి సెంటర్లో, మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్యామల కాశిరెడ్డి ఉన్నతమైన ఆశయంతో తన తండ్రి పేరున ఫౌండేషన్ స్థాపించి గత 13సంవత్సరాల నుండి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తూ, వేసవికాలంలో చలి వేంద్రలు ఏర్పాటుతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, వివిఆర్ మనోహర్ రావు, జానీ, రామిరెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 30 లోపు నగరపంచాయతీ పన్నులు చెల్లించి 5 శాతం రాయితీ పొందండి

### నగర పంచాయతీ కమీషనర్ శ్రీనివాసరావు




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5**

ఏప్రిల్ 30 లోపు ఇంటి పన్ను , ఖాళీ స్థలం పన్ను చెల్లించి 5% తగ్గింపు పొందండిని నగరపంచాయతీ కమీషనర్ శ్రీనివాసరావు నగరపంచాయతీ లోని ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి మొత్తం ఇంటి పన్ను , ఖాళీ స్థలం పన్ను ను ఏక మొత్తం ఒకేసారి ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ ఐ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపు దారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపిందని, 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ఇంటి పన్ను ఖాళీ స్థలం పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏకమొత్తం ఒకేసారి చెల్లించిన వారికి 5 శాతం తగ్గింపు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జిఓ.ఆర్టీ నం.267 జారీ చేసిందన్నారు. ఈ అవకాశం ఏప్రిల్ 30 వరకు మాత్రమేనని అలాగే అన్ని ప్రభుత్వ సెలవు దినములలో కూడా 5%తగ్గింపు తో గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగినదన్నారు . ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపుదారులు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఇంటి పన్ను , ఖాళీస్థలం పన్ను చెల్లించి 5 శాతం తగ్గింపు పొందాలని కోరారు.

# మాలకొండలో సందడి

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 5**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం లో శనివారం భక్తుల సందడి వాతావరణం నెలకొంది. మే నెలలో స్వామి వారి జయంతి కావడంతో ఈ శనివారం భక్తుల అధిక సంఖ్యలో నృసింహ స్వామివారి మాలాధారణ ధరించారు . దీంతో కొండపై కాస్త సందడి వాతావరణం నెలకొంది. అలాగే స్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా 11,16,458 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం.



**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 5:**

భారతదేశ ఉప ప్రధాని రాజకీయవేత ఉత్తమ పార్లమెంటీరియన్ అనేక ఉన్నతమైన పదవులను సమర్థతతో పరిపాలించిన పరిపాలనాధ్యక్షులు చట్టాల కు రూపకల్పన కల్పించిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా కంభం ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్వో కిరణ్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పానుగంటి షాలెం రాజ్ మాట్లాడుతూ ఈ సమాజానికి అణగారిన వర్గాలకు బాబు జగ్జీవన్ రామ్ బిఆర్ అంబేద్కర్ రెండు కళ్ళ లాంటి వారని వారి ఆలోచన విధానాలను గౌరవించి సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని కోరారు .ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నేదరపల్లి జయరాజ్ మాట్లాడుతూ అణగారిన ప్రజలకు కార్మికులకు మహిళలకు అనేక చట్టాలను తెచ్చి వారి అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది ఆర్ఐ పీరా మరియు వీఆర్వోలు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు శ్యామ్ భాస్కర్ పోలయ్య రామయ్య బాబ్జి బాల్ ప్రసాద్ రమేష్ కుమార్ శేఖర్ ఠాగూర్ యేసు తదితరులు పాల్గొన్నారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5**

గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, నగర పంచాయతీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి నివాళు లు అర్పించారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 5**

చంద్రశేఖరపురం మండలంలోని అంబవరం గ్రామంలో దాతల సహకారంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. అంబవరం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎం. పి. నరసరాజు జ్ఞాపకార్థం వారి కుమారులు ఎం. పి. శ్యామ్ సుందర్ రాజు, శ్రీనివాసరాజు, కీర్తిశేషులు జి. రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు జి. ఎస్. శ్రీనివాసరాజు, జి.ఎస్ తిరుపతయ్యలు, కీర్తిశేషులు తిరుపాల్ రాజు జ్ఞాపకార్థం వారి కుమారులు జి. నారాయణ రాజు బి ఈ ఎల్ లు తమ ఆర్థిక సాయంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సౌకర్యార్థం దాతలు ముందుకు రావడం చాలా అభినందనీయ విషయం అన్నారు సొంత నిధులతో ప్లాంట్ నిర్మించి మంచినీరు సరఫరా చేసేందుకు సహకరించిన దాతలను ఆయన అభినందించారు గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కూడా అన్ని విధాలుగా సహకరించాలని వారికి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబవరం సర్పంచ్ కొండూరి కొండయ్య



మాజీ సర్పంచ్ జీ. వెంకట్రామరాజు ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు కొండూరు వెంకటయ్య భైరవకోన ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ ముప్పాల కృష్ణంరాజు మండల టిడిపి అధ్యక్షులు డా.బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు ఎన్. సి. మాలకొండయ్య చెరుకుపల్లి వెంకటరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్5**

సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగిందని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందని, సీతా సమేతంగా అయోధ్యలో శ్రీరాముల వారి పట్టాభిషేకం జరిగింది. బ్రహ్మదేవుడు వాల్మీకి మహర్షికి ఇచ్చిన వరం రామ ఆయనం రామాయణం అంటే రాముని ప్రయాణం. రాముని మార్గమంతా ప్రయాణమంతా ధర్మమయం, చేసినదంతా ధర్మహితం, ప్రజాహితం, జాతి హితం, ధర్మనిష్టని కార్యదీక్షని తను తన జీవితమంతా ఆచరించి చూపిన ధర్మమూర్తి వేదమూర్తి అందుకే రామరాజ్యం అన్నారని దారపనేని పేర్కొన్నారు. చైత్ర శుద్ధ నవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవోపేతంగా జరుపుతారని, భద్రాచలం అయోధ్యను తలపించే విధంగా ఉంటుందని దారపనేని పేర్కొన్నారు.

# గోవా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు.

## ఒక ద్విచక్ర వాహనం సీజ్.. ఇద్దరు వ్యక్తులు అరెస్టు.



**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 5:**

కంభం మండలం చిన్న కంభం గ్రామంలో అక్రమంగా గోవా మద్యం అమ్మకాలపై డి. బాలయ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి టాస్క్ ఫోర్స్ వారితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చిన్న కంభం గ్రామానికి చెందిన నక్కా ప్రసాద్ అనే వ్యక్తిని మరియు అతనికి తరచుగా గోవా మద్యం సీసాలు ట్రైన్ ద్వారా సరఫరా చేస్తున్న గోవాలో పనిచేస్తున్న కర్నూలుకు చెందిన బెస్త హరికృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 53 గోవా మద్యం బాటిళ్లను మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మినా బెల్ట్ షాపులు నిర్వహించినా అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి -సహాయ వ్యవసాయ సంచాలకులు ఎగ్గొని వెంకటరమణ**

**ప్రారంభించిన బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, యన్.సి.మాలకొండయ్య**





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 5**

మండలంలో కంది వేసినటువంటి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కంది కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు(రై) ఎగ్గొని.వెంకటరమణ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద గోగులపల్లి గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు, యన్. సి. మాలకొండయ్య, కనిగిరి ఏడిఏ ఎగ్గోని వెంకటరమణ కందుల కొనుగోలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు పండించినటువంటి కందులను తక్కువ ధరలకు దళారుల అమ్మి మోసపోకుండా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర క్వింటా 7550/- ధరకు విక్రయిం చుకోవాలని తెలియజేశారు. కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎగ్గోని వెంకటరమణ మాట్లాడుతూ ఏపీమార్క్ ఫెడ్ వారు పిఎసిఎస్ వారి ఆధ్వర్యంలో కందులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కొనుగోలు కేంద్రంలో కందులు అమ్ముకోవడానికి వచ్చేముందు కందులలో తేమ శాతం అనేది 12 శాతం కంటే తక్కువ ఉండేల రైతులు చూసుకోవలెనని తెలియజేశారు. కందులు కొనుగోలు చేసి ఒంగోలుకు లోడు వెళ్లిన నాలుగు రోజుల లోపల రైతు ఆధార్ నెంబర్ కి లింక్ అయిన అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కంది పంట పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్, పిఎసిఎస్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి , టిడిపి నాయకులు పునుగుపాటి రవి కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 5**

స్థానిక బెల్లంకొండ నగర్ లోని మండల బిజెపి కార్యాలయంలో దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ జగజీవన్ రామ్, భారతదేశానికి చేసిన సేవలను వివరించారు అటువంటి మహనీయుని ఆశయ సాధనకు అందరూ ఘటి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ శాఖ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్5.**

భారత మాజీ ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

మండల వైసీపీ నాయకులు డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబూజీ జీవితం అందరికీ ఆదర్శనీయమని, జగ్జీవన్ రామ్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాట మర్చిపోలేనిదని, సమానత్వం, అంటరానితనం నిషేధం, జమిందారీ వ్యవస్థ రద్దు తదితర విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన గొప్ప మహనీయుడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాష, అంబటి కొండారెడ్డి, ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీరామ్ రమేష్, బిసీ సెల్ అధ్యక్షులు చేనికల శ్రీనివాసులు, పట్టణ యూత్ అధ్యక్షులు తుపాకుల ఆంజనేయులు రెడ్డి, సర్పంచ్ పిన్నిక రత్తయ్య, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, పోతుల రమేష్, షేక్ రసూల్,షేక్ కాలేషా, షేక్ రసూల్ ఖాన్, సూరిపోగు మాల్యాద్రి, పాలేటి ప్రేమ్ కుమార్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ



**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్5.**

జన విజ్ఞాన వేదిక జిల్లా శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని గౌరవాధ్యక్షులు డాక్టర్ టీ చెన్నకృష్ణ కోరారు. శనివారం జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ టీ చెన్నకృష్ణ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏప్రిల్ 13వ తేదీన జరిగే జనవిజ్ఞాన వేదిక జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ టీ చెన్నకృష్ణ పిలుపునిచ్చారు. పామూరులో జరిగిన సమావేశంలో జన విజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా ప్రజలలో శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నదని సామాజిక సాంకేతిక రంగాలలో నిరంతరం వచ్చే మార్పులను సైన్స్ వ్యతిరేకంగా కార్యక్రమాలను ప్రశ్నించి సైన్సు సైన్స్ గొప్పతనాన్ని ప్రజలకి విద్యార్థులకు తెలియజేస్తున్నమని విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ అన్నారు. ఏప్రిల్ 13వ తేదీన పామూరులోని ఆల్ఫా స్కూల్ గ్రౌండ్స్ నందు బహిరంగ సభ మరియు సైన్స్ ఎక్స్పో కళ్లకు గంతలు కట్టుకొని బండి నడపడం మండే నూనెలో నుంచి బజ్జీలు తీయటం వంటి కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ హాజరవుతారని పామూరు మండల కార్యదర్శి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాలకొండ రెడ్డి, జిల్లా నాయకులు రమణయ్య, ఖాజా హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, వెంకట్రావు, అబ్దుల్లా, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు ఉదయ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గునుపూడి సోదరులు





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 5**

అనారోగ్యంతో బాధపడుతున్న ఒక యాచకుడిని ఆదుకొని తమ మానవత్వాన్ని చాటుకున్నారు గునుపూడి సోదరులు పట్టణంలోని గునుపూడి చెంచయ్య ధర్మ సత్రంలో తలదాచుకుంటున్న నరసింహ అనే ఒక యాచకుడు ధర్మ సత్రం మూసివేయడంతో తనకున్న అనారోగ్యం దృష్ట్యా ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని మానవతా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ముvvల పార్థసారథి, కార్యదర్శి బండి అశోక్ లతోపాటు మరో మహిళ సామి పద్మావతి గునుపూడి సోదరుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది దీంతో స్పందించిన గునుపూడి భాస్కర్ సోదరులు మధు పట్టణంలోని మరో అనాధాశ్రయ నిర్వాహకులతో మాట్లాడి యాచకుడైన నరసింహం ను చేర్పించారు అలాగే 5000 రూపాయల నగదు, బట్టలు, పండ్లు అందించారు అదేవిధంగా సామి పద్మావతి కూడా నరసింహం దుప్పట్లు, బట్టలు, లుంగీల తో పాటు 1000 రూపాయలు నగదు కూడా అందించారు అలాగే ఈ విషయం తెలుసుకున్న హోటల్ నిర్వాహకులు ఆకుపాటి వెంకయ్య కూడా వెయ్యి రూపాయలు నగదు అందజేశారు ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజలు గునుపూడి సోదరులు మధుతోపాటు సామి పద్మావతి, వెంకయ్యల దానగుణాన్ని అభినందించారు.

## గోపానిపల్లె అంబేద్కర్ భవనంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మండల దళిత నాయకులు కోలా రాజేష్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దళిత నేతలు, కార్యకర్తలు.**

**బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం కావాలి.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 5**

భారత ఉప ప్రధాని, దళిత , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కొమరోలు మండలం గోపానిపల్లె లోని డాక్టర్ అంబేద్కర్ భవనంలో శనివారం మండల దళిత నాయకులు కోలా రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి గోపాని పల్లి గ్రామం తో పాటు పలు గ్రామాలలోని దళిత నేతలు భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఆ సందర్భంగా దళిత నాయకులు కోలా రాజేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి, సమాజానికి, దళిత బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు ఎన్నటికీ మరువరానివని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధులని, భరతమాత ముద్దుబిడ్డ అని విద్యార్థి దశలోనే మహాత్మా గాంధీ ఆశయాలకు, ఆయన చేపట్టిన అహింసాహిత సిద్ధాంతాలకు ప్రభావితుడై 1930లో స్వాతంత్ర ఉద్యమం చేపట్టారని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన, దళితుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. నాడు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను పునికిపుచ్చుకొని అంటరానితనం నిర్మూలనకు చేసిన కృషి ఫలితంగా నేడు భారతదేశంలో ప్రజలందరూ ఐక్యమత్యంతో సోదర భావంతో కలిసి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలపాటు పార్లమెంటు సభ్యులుగా ,మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా, భారతదేశ ఉప ప్రధానిగా అనేక పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నెతెచ్చారని పేర్కొన్నారు. 1967 లో డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారని ,1968లో కాన్పూర్ విశ్వవిద్యాలయం ఆయనను డాక్టరేట్ తో ఘనంగా సన్మానించిందని వివరించారు. భరతమాత ముద్దుబిడ్డగా పేరు ప్రఖ్యాతలు పొందిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత ఆచరించి ఆయన ఆశయాల సార్థకతకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు దళిత నేతలు బాబు జగ్జీవన్ రామ్ దేశానికి సమాజానికి దళితుల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఆ కార్యక్రమంలో దళిత నాయకులు ఇసుకల ఓబయ్య, కలివేల బాలశౌరి, విజయ శేఖర రావు ,ప్రసాద్ రావు, ప్రకాశరావు, భాస్కర్, విజయ్ చందర్ ,సుందర్రావు తోపాటు మండలంలోని దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మానవాళికి ఆదర్శనీయుడు శ్రీరామచంద్రుడు

**శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ముత్తుముల**

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5**

మానవాళికి ఆదర్శనీయుడు శ్రీరామచంద్రుడని గిద్దలూరు ఎమ్మెల్యే, ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాముని చరితం చాలా గొప్పదని, రామబాణం పరాక్రమానికి నిదర్శమన్నారు. రామరాజ్యం త్రిభువన పూజ్యమన్నారు. రామ నామం పరమ పావనమన్నారు శ్రీరాముడి పాలనలో అయోధ్యానగరం సుభిక్షంగా, సస్యశ్యామలంగా విరాజిల్లిం దన్నారు రాముని ధర్మ ప్రవర్తన ఈ భూమిపై సజ్జన జీవితానికి,మంచి మనిషిగా ఎలా జీవించవచ్చో అర్థమవుతుందన్నారు. దుష్ట శిక్షణే తన పరమావధిగా, తనకు హితమైన వ్రతంగా, సమతమైన ధర్మంగా శ్రీరాముడు ముందుకు సాగారన్నారు. పితృవాక్య పరిపాలనకు రాముడు నేటికీ ఆదర్శమన్నారు. ప్రతి దంపతులు సీతారాముల్లాగా జీవించగలిగితే ధార్మికతతో పాటు సుఖశాంతులు వర్ధిల్లుతాయన్నారు రాముని దయవల్ల ప్రజలందరి జీవితాలలో వెలుగులు నిండి , సుఖశాంతులు విరాజిల్లాలని ముత్తుముల అశోకరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకి అభిమానులకు, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి.

**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్5.**

ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండుగను జరుపుకోవాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ యారవ రమాదేవి అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండుగను జరుపుకోవాలని శ్రీరామచం ద్రమూర్తి కృపకు పాత్రులు కావాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శ్రీరామనవమి పండుగ శు భాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి.



## దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ కారుణ్య నియామకం ఉత్తర్వులు

నారాయణస్వామికి ఉత్తర్వుల కాపీని అందజేసిన ఎమ్మెల్యే



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 5**

చంద్రశేఖరపురం మండలం లోని మిట్టపాలెం గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకుడు మంకాల సత్యనారాయణ శర్మ గారి అకాల మరణం తో వారి కుమారుడు మంకాళ నారాయణ స్వామి కి దేవస్థానం లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం కారుణ్య నియామకం ఉత్తర్వులు ను ఉగ్ర నరసింహ రెడ్డి గారి చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ సిబ్బంది డోలా శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన బైలడుగును సన్మానించిన ఉపాధ్యాయులు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 5**

ఇటీవలే నూతనంగా గిద్దలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన బైలడుగు బాలయ్య యాదవ్ ను ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిబ్బంది శాలువాలు, పూలమాలాలతో ఘనంగా సన్మానించారు. బైలడుగు బాలయ్య యాదవ్ ఉయ్యాలవాడ పాఠశాలకు పూర్వ విద్యార్థిగా, ఉన్నత పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో, పాఠశాల అభివృద్ధి పరంగా దాతగా ముందుండి అనేక కార్యక్రమాలు నడిపిన వ్యక్తి అని కొనియాడుతూ, మున్ముందు అనేక ఉన్నత పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ఆర్ డి కుమార్, ఉపాధ్యాయుల, బాల గురవయ్య, ఇ.వెంకటేశ్వర్లు, ఎస్.కె మహబూబ్ పీర, అందే పుల్లయ్య, ఎం పుల్ల నాయక్, పి.వేణుగోపాల్,కాదరయ్య లు పాల్గొన్నారు.

## రహదారులను ఆక్రమిస్తే చర్యలు తప్పవు – సీఐ ఖాజావలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 5**

రహదారులను ఆక్రమించి తోపుడుబండ్లను ఏర్పాటు చేస్తే అటువంటి వారిపై చర్యలు చేపడతామని కనిగిరి సీఐ ఖాజావలి అన్నారు. శనివారం స్థానిక పామూరు బస్టాండ్ లో రహదారులను ఆక్రమించి తోపుడుబండ్లను ఏర్పాటు చేసి బస్సులు, ద్విచక్ర వాహనదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్న తోపుడుబండ్ల వ్యాపారులను సీఐ ఖాజావలి హెచ్చరించారు. పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తూ తోపుడుబండ్లు ఏర్పాటుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సై టి శ్రీరామ్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు డా. ఉగ్ర

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 5**

కనిగిరి నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం శ్రీరామనవమి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, గ్రామాలలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని జరిగే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకోవాలని అన్నారు. సీతారాముల ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## శ్రీరామనవమి పర్వదిన వేడుకలకు

# ముస్తాబైన రామాలయాలు

**భక్తుల సౌకర్యార్థం రామాలయాలను తీర్చిదిద్దిన నిర్వాహకులు -సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు.**

**కొమరోలు లోని పట్టాభి రామస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించనున్న వేడుకలు -భక్తులు భారీగా తరలివస్తారనే అర్చనాలతో ఏర్పాట్లు.**









**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 5**

శ్రీరామనవమి పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు వీలుగా మండలంలోని రామాలయాలను ముస్తాబు చేశారు .ఈనెల ఆరవ తేదీన శ్రీరామ నవమి పర్వదిన వేడుకలను హిందువులు జరుపుకొనున్నారు. ఆ సందర్భంగా ఆలయాలకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయాల నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు . నివారం సాయంత్రానికి ఆలయాలను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దారు. ఇక ఆదివారం తెల్లవారుజాము నుంచి రామాలయాలలో పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. కొమరోలు లోని పట్టాభి రామస్వామి ఆలయంలో ఉదయం 10 గంటల నుంచి సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల విందుగా, రంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఆ అద్భుత, అపురూప దృశ్యాలను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తారనే అంచనాలతో ఆలయంలో ఏర్పాటు చేస్తున్నారు. ఇక మండలంలోని అన్ని గ్రామాలలోని రామాలయాలలో శ్రీరామనవమి పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు, సాయంత్రం సీతారామ లక్ష్మణ తదితర దేవతల ఉత్సవ విగ్రహాలతో గ్రామాలలో ఊరేగింపు నిర్వహించేందుకు కూడా ఏర్పాటు చేశారు. వేడుకలకు హాజరుకానున్న భక్తులకు వడపప్పు, పానకం తో పాటు తీర్థప్రసాదాలు పంపిణీ చేసేందుకు దాతల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నారు ..కొమరోలు లోని పట్టాభి రామస్వామి ఆలయంలో జరిగే వేడుకలకు కొమరోలు తో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. ప్రతి సంవత్సరం పట్టాభి రామస్వామి ఆలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు రంగ రంగ వైభవంగా ఘనంగా నిర్వహించే సాంప్రదాయం కొనసాగుతున్నది .ఈ ఏడాది మరింత ఉత్సాహంగా ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించాలనే ఆశయంతో నిర్వాహకులు కృత నిశ్చయంతో ఉన్నారు. ఆదివారం సాయంత్రం కొమరోలు పట్టణంలో సీత,రామ, లక్ష్మణ తదితర దేవతామూర్తుల విగ్రహాలను ప్రత్యేక వాహనంపై అలంకరించి మేళ తాళాలతో పట్టణంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఘనంగా బాబు జగ్జీజీన్ రామ్ జయంతి





**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 5**

పుల్లల చెరువు మండల కేంద్రము బస్టాండ్ సెంటర్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి బంక శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు మాట్లాడుతూ బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని అన్నారు. 1936–1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971 భారత–పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారని కొనియాడారు. పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారని,అలాగే.. 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారన్నారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్టయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారన్నారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పీఆర్ వో బంక శ్రీనివాసరావు మాట్లాడుతూ 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు.కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారన్నారు.దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు.జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.దళిత హక్కుల కోసమే కాదు.. మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనే వారు. తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారన్నారు.

జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఎక్కువగా ఏకీభవించేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ముందున్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన జగ్జీవన్‌రామ్ తన 78వ ఏట కన్నుమూశారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సంపత్ కుమార్, టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, పుల్లల చెరువు మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు, వైసీపీ మాజీ మండల కన్వీనర్ ఉడుముల శ్రీనివాసరావు, పుల్లల చెరువు సర్పంచ్ బడిపాటి ఓబుల్, వైసీపీ ప్రకాశం జిల్లా యాక్టివేట్ సెక్రటరీ దొమకాల వేంకటేశ్వర్లు, వీరారెడ్డి, బిజెపి నాయకులు డాక్టర్ మల్లికార్జున్,ఆరేవుల యర్రగురవయ్య,బడిపాటి వెంకటరాములు, ఆరేవుల శెట్టి గురవయ్య, కృపాదానం, కాసిం వలి, బడిపాటి వెంకటేశ్వర్లు, లక్ష్మానాయక్, బడిపాటి మరియదాసు, బడిపాటి

## మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

### గంగసాని హుస్సేన్ రెడ్డి వైసీపీ మండల అధ్యక్షుడు.



**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్ 5**

రామరాజ్యంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, నైతిక విలువలకు, సుపరిపాలనకు శ్రీరాముని పాలన నిదర్శనమని వైసీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. శ్రీరామనవమి పండగ సందర్భంగా మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలను కన్నబిడ్డల్లా భావించి పాలన గావించిన శ్రీరాముడు అందరికీ ఆరాధ్య ధైవమన్నారు. మండు వేసవిలో చలువ పందిళ్లతో వేసిన మండపాలతో ప్రతి గ్రామంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని, సీతారాముల ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆకాంక్షించారు.

## చంద్రశేఖరపురం మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 5**

చంద్రశేఖరపురం మండల ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులకి అత్యంత ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడని, సీతారాముల అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లో సర్వదోషాలు తొలగి, సర్వశుభాలు కలగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసి శ్రీరామనవమి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## శ్రీరామనవమి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఏప్రిల్ 5**

శ్రీరామనవమి పండుగను కనిగిరి నియోజకవర్గ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి అన్నారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పై సమగ్ర విచారణ జరపాలి







**ప్రవీణ్ పగడాలది హత్యా? ప్రమాదమా? .ఇంతవరకు నిర్ధారించని పోలీసులు.**
**పోస్టుమార్టం నివేదిక ప్రకటనలో జాప్యం వెనుక ఆంతర్యం ఏమిటి.?**
**ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి సంఘటన జరగటం సమాజ శ్రేయస్సుకు విఘాతం.**
**ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పై సమగ్ర విచారణ జరిపించి ఆయన కుటుంబానికి తగు న్యాయం చేయాలి.**
**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.**
**ప్రవీణ్ పగడాల అస్తమించిన పోరాటయోధుడు.**
**బరువెక్కిన హృదయాలతో కన్నీటి నివాళులర్పించిన క్రైస్తవ సంఘాలు.**
**కొమరోలు పట్టణంలో శాంతితో ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సంఘాలు.**

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 5.**

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతి పై సమగ్ర విచారణ జరిపించి క్రైస్తవ సంఘాలకు, ప్రవీణ్ పగడాల కుటుంబానికి తగు న్యాయం జరిపించాలని కోరుతూ కొమరోలులో మండలంలోని క్రైస్తవ సంఘాలు శనివారం శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా మండలంలోని క్రీస్తు పరిచారకులు, క్రీస్తు బోధకులు, డివైన్ ఫాలోవర్స్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ ఆధ్వర్యంలో కొమరోలు పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆర్సీఎం చర్చి వరకు భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి పల్లె బాబు అధ్యక్షత వహించారు .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాస్టర్ ప్రవీణ్ ది హత్య లేక ప్రమాదమా అనే విషయాలు ఇప్పటికీ ప్రభుత్వం నిర్ధారించక పోవటం అనేక అనుమానాలకు తావిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి చెంది పది రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు పోస్టుమార్టం నివేదిక ఎందుకు బహిర్గతం చేయటం లేదని దీని వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇలా జాప్యం చేస్తున్నందువల్ల అనేక అనుమానాలకు తావిస్తుందని ఆయన పేర్కొన్నారు .ప్రభుత్వం ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి సంఘటనలు జరగటం సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని అభిప్రాయపడ్డారు .పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై విష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరిపించి ఆయన కుటుంబానికి తగు న్యాయం చేయాలని క్రైస్తవ నేతలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అనవసరమైన వ్యాఖ్యానాలు చేస్తున్న వారు, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సమంజసం కాదని ,ఇప్పటికైనా అలాంటివారు తాము చేసిన వ్యాఖ్యానాలపై పశ్చాత్తాపం వ్యక్తం చేస్తూ బహిరంగ క్షమాపణ చెప్పాలని క్రైస్తవ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన ఘటి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతితో ఇప్పటికే దళిత క్రైస్తవ సోదరుల హృదయాలు బరువెక్కి ఉన్నాయని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సోదరులు మంచి ఆత్మీయుడైన, పోరాట యోధున్ని కోల్పోయారని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ సంఘాల నేతలు కార్యకర్తలు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం తెలియజేస్తూ కన్నీటి నివాళులర్పించారు. ప్రవీణ్ పగడాల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు .ఆ కార్యక్రమంలో ఆర్.సి.యం చర్చి ఫాదర్ జోసెఫ్ కుమార్, సీఎస్ఐ పాస్టర్లు సతీష్ కుమార్ , రాజేష్, యహోవా శివారెడ్డి, బిజె పీటర్, సీయోను మందిర పాస్టర్ జాన్, దస్తగిరి ,ఏసుదాసు ,విజయ శేఖర్, కాలేబు, నరసింహులు ,లాజరస్ తో పాటు పలువురు క్రైస్తవ సంఘాల సోదరులు అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. క్రైస్తవ సంఘాలు చేపట్టిన శాంతి యుత ర్యాలీని కొమరోలు ఎస్సై నాగరాజు పర్యవేక్షించారు.

## కోర్టు భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**– హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మధ రావు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 05**

తీర ప్రాంత ప్రజలకు న్యాయ సహాయం అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సింగరాయకొండ కి మంజూరు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాల నిర్మాణ పనులను త్వరగా త్వరగా పూర్తి చేయాలని హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మథ రావు పేర్కొన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలో కార్యాలయాల ప్రాంగణం లో చేపట్టిన కోర్టు భవనాల నిర్మాణం పనులను శనివారం హై కోర్టు న్యాయమూర్తి డా. కె. మన్మథ రావు, జిల్లా సెషన్స్ జడ్జి ఎ.భారతి, అడిషనల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ నిఖిల్ రెడ్డి, జిల్లా ఎస్పీ దామోదర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుచున్న కోర్టు నిర్మాణం పనులను గురించి రోడ్లు భవనాల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని త్వరలో కోర్టు భవనాలు కక్షిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని హై కోర్టు న్యాయమూర్తి డా జస్టిస్ కె మన్మథరావు సూచించారు. కోర్టు భవనం వద్ద కక్షిదారులకు అవసరమైన సాధారణ వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారి వెంట తహసీల్దార్ ఎ దామోదర్,సిఐ చావా హాజరత్తయ్య, సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, న్యాయవాదులు కె వి నారసింహ రావు, బక్కముంతల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు

**మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి**



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 5**

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని కందుకూరు నియోజ కవర్గ ప్రజలకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి పండుగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలను, సుఖ శాంతులను, సమృద్ధిని తీసుకురావాలని మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదర్శ వ్యక్తిత్వం, మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముడు

# పొదిలిలో డాక్టర్ గీతను అభినందించిన దేశం పార్టీ నాయకులు









**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 5**

స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీతను శనివారం నాడు పలువురు దేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అభినందించారు డాక్టర్ గీత ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు ఆమెను శాలువలు, పూలదండలు, పుష్పగుచ్చాలతో సత్కరిస్తూ, తమ శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టర్ గీతను కలసి అభినందించిన వారిలో దేశం పార్టీ మైనార్టీ యువ నాయకులు షేక్ మస్తాన్, షేక్ జహీర్, షేక్ అహ్మద్, తెలుగుదేశం మహిళా నాయకురాలు ఎస్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసా బేగం, తలమల్ల గ్రామ టిడిపి నాయకులు గోగినేని వెంకట్రావు, అన్నవరం గ్రామ దేశం పార్టీ నాయకులు కట్ట బ్రహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నేతలు

**రిపోర్టర్ సంతమాగులూరు, పెన్ పవర్ ఏప్రిల్ 05**



బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని ఆ పార్టీ సంతమాగులూరు మండల అధ్యక్షుడు దేవరపల్లి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకటరెడ్డి శనివారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. తొలిసారిగా సంతమాగులూరులో బీజేపీ నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆ కమిటీకి వారిని ఎంపిక చేయడం పట్ల పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో మండలంలో పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. ఇప్పటికే బీజేపీ సభ్యత్వం నమోదులో అనుకున్న టార్గెట్ సాధించామని తెలిపారు. అనంతరం పురందేశ్వరికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో చిరుసత్కారం చేశారు.

జనేడు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏల్చూరులో ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు దేవరపల్లి నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకటరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు అజరామరం 118వ జయంతి వేడుకల్లో స్మరించుకున్న వక్తలు





**రిపోర్టర్ సంతమాగులూరు, పెన్ పవర్ ఏప్రిల్ 05**

భారత ఉప ప్రధానమంత్రితో పాటు భారత రక్షణ మంత్రిగా, కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన స్వీకరించిన పదవులకే వన్నె తెచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ సేవలు అజరామరం అని తహశీల్దార్ రవిబాబు అన్నారు. తరాలు మారినా తరగని అభిమానం చురుగొన్న మహనీయుడు ఈ దేశ ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఎంపీడీవో జ్యోతిర్మయి పేర్కొన్నారు. నేటి యువతరానికి ఆయన జీవితం స్ఫూర్తి దాయకమని ఎస్సై పట్టాభిరామయ్య అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను సంతమాగులూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమృతపూడి శేఖర్ బాబు, ఉపాధ్యాయులు దొడ్డ డేవిడ్ లేకపోగు నరేంద్ర కుమార్, దుపాటి పాపయ్య, సీనియర్ పాత్రికేయులు అంగలకుదుటి కోటేశ్వరరావు, సర్పంచులు జిర్రా విజయబాబు, పుచ్చకాయల నాగేశ్వరరావు, డి.రవికుమార్ పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత బాబూ జగ్జీవన్ రామ్ - జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 05**


స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని, విలువలతో కూడిన ఆయన జీవితం మన అందరికీ ఆదర్శనీయమని.. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం ఒంగోలు లోని అంబేద్కర్ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, డా.బాబూ జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే కుల వివక్షతను ఎదుర్కొని సమాజ అభ్యున్నతి కోసం కృషి చేసారన్నారు. ఆయన జీవితాన్ని సామాజిక న్యాయం, రైతుల సంక్షేమం, దేశ అబివృద్ధికి అంకితం చేసారన్నారు. అతి చిన్న వయస్సు లోనే శాసన సభ్యులుగా ఎన్నిక కావడం జరిగిందని, 8 సార్లు పార్లమెంట్ సభ్యులుగా పనిచేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరణించే వరకు దేశ సేవకు, సమాజ అభ్యున్నతి కోసం కృషి చేసారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎన్నో ఏళ్ల పాటు జైలు జీవితం గడిపారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి దళితుల హక్కుల కోసం పోరాడారన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. అతి పిన్న వయస్సు లోనే భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆ శాఖ ను సమర్ధవంతగా ముందుకు నడిపి దేశానికి ఆహార భద్రత కల్పించారని అన్నారు. 1971 ఇండో పాక్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని, షెడ్యూల్ కులాల అభ్యున్నతికి దళితుల హక్కులను రాజ్యాంగంలో డా బి ఆర్ అంబేడ్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. జిల్లా లో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు అవసరమైన మరమ్మతులు చేయడం జరుగుచున్నదన్నారు. అలాగే సంక్షేమ వసతి గృహాల్లో చదువుచున్న విద్యార్ధులకు ముఖ్యమంగా బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సంతనూతల పాడు శాసన సభ్యులు బి ఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చి సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్లో వివిధ మంత్రిత్వ శాఖ లలో సేవలందించారన్నారు. జాతీయ భద్రత, ఆహార భద్రత నెలకొల్పడంలో ఆయన పాత్ర వెలకట్టలేనిదన్నారు.





పట్టుదల, ఆశయ సాధనకు నిలువెత్తు నిదర్శనం.. డా. బాబు జగ్జీవన్ రామ్ అని అభివర్ణించారు. స్వతంత్ర సమర యోధుడిగా ఆయన చేసిన పోరాటం, రాజ్యాంగ అమలులో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలు ఆదర్శనీయమని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, డా. బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో జిల్లా యంత్రాంగం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. డా. బాబూ జగ్జీవన్ రామ్ మహోన్నతమైన వ్యక్తి, స్వయం కృషితో ఎదిగిన వ్యక్తి అని, ఆయన ఏ పదవి చేపట్టినా సమర్ధవంతంగా నిర్వర్తించి అందరి మన్ననలు పోదారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమసమాజ స్థాపనకు ఆయన కన్నకలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ, భారత ఉపప్రధాని స్థాయికి ఎదిగారంటే.. ఆయన అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనం అని చెప్పవచ్చున్నారు. బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలుచేసారన్నారు. బాబు జగజ్జీవన్ రావ్ సేవలను మనం గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం.. జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నేతలతో కలసి డా.బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు దళిత సంఘాల నేతలు.. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, చెందిన పలువురు దళిత సంఘాల నేతలు, విద్యార్ధులు, ప్రజలు పాల్గొన్నారు.





# శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్5:**

కందుకూరు నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీరామనవమి పర్వ దినాన్ని ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. పరిపాలనలో ఆదర్శాన్ని, కుటుంబంలో బంధాలను బంధుత్వాలను ఆదర్శంగా చూపిన శ్రీరామచంద్రమూర్తి మనందరికీ ఆదర్శమని అటువంటి శ్రీరాముని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు

## బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్5:**

కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం ఆజరామరమైనది. తరతరాలకు ఆదర్శనీయమైనది. సీతారాముల ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గం ప్రజల పై ఉండాలని ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని అన్నారు.

# శ్రీరామనవమి శుభాకాంక్షలు

## ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 5:**

ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండుగను జరుపుకోవాలని, ఆ శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులు కావాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ శ్రీ తూమాటి మాధవ రావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ శివ సాయి 25వ వార్షికోత్సవ సంబరాలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి












**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 5**

పట్టణంలోని ఓ.వి రోడ్ లో శ్రీ శివ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ ఓరుగంటి శివరామయ్య ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు కన్న కలలను పిల్లలు సాకారం చేయాలని చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులలో సమాజ సేవా దృక్పథం పెంపొందించడానికి శ్రీ శివ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కృషి చేస్తుందని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యారంగంలో నూతన సంస్కరణలు ప్రవేశపెట్టి విద్య రంగ బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు కష్టపడి తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కరస్పాండెంట్ శివరామయ్య మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధి కోసమే కృషి చేస్తుందని శ్రీ శివ సాయి పబ్లిక్ స్కూల్ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి,దర్శి తహసిల్దార్ శ్రావణ్ కుమార్, శివ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు








**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్5:**

కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని అన్నారు. దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారన్నారు.అనంతరం పట్టణంలోని చర్చి సెంటర్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శికామణి, గురజాల బెంజిమెన్, పులి నాగరాజు, చనమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, మట్టిగుంట శీను, కావలి ఏసుదాసు, దార్ల సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, చేవూరి రమేష్ బాబు, అక్కిలగుంట ఆశీర్వాదం, గోచిపాతల ప్రసాదు, జడ రవీంద్ర, మెండా లెనిన్ బాబు, ఎండ్లూరి పుల్లయ్య చదలవాడ ఇమ్మానియేలు, ఉచ్చులూరి సుబ్బారావు మరియు పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, అత్తంటి శ్రీహరి నాయుడు, షేక్ మున్నా, షేక్ సలాం, చుండూరి శ్రీనివాసరావు, మూసా, కల్లూరి శైలజ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

## నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్5:**

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. రామరాజ్యంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, నైతిక విలువలకు, సుపరిపాలనకు శ్రీరాముని పాలన నిదర్శనమన్నారు. ప్రజలను కన్నబిడ్డల్లా భావించి పాలన గావించిన శ్రీరాముడు అందరికీ ఆరాధ్య ధైవమన్నారు. మండు వేసవిలో చలువ పందిళ్లతో వేసిన మండపాలతో ప్రతి గ్రామంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని, సీతారాముల ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు

## ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 5**

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ప్రజలకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. జగదానందకారకుడు, జగదభిరాముడు, లోకాభిరాముడు శ్రీరామచంద్రమూర్తి జీవితం అందరికీ ఆదర్శమని, కుటుంబ బాంధవ్యాలు శ్రీరామచంద్రుని ధర్మ పరిపాలన అందరికీ ఆదర్శమని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. శ్రీ సీతారామ చంద్రుల కరుణాకటాక్షాలు తో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని ఎమ్మెల్సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆకాంక్షించారు.



## శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు

# తెలిపిన అమడసాని, గూడంశెట్టి రవి





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 5**

శ్రీరామ నవమి పండుగ సందర్భంగా చంద్రశేఖరపురం మండల ప్రజలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అమడసాని బాల కేశవరెడ్డి, మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామ చంద్రుడు భారతీయులందరికీ అత్యంత ఆరాధ్య దైవమని, ధర్మాన్ని కాపాడడానికి మరియు ధర్మో రక్షిత రక్షితః పాటిస్తూ శ్రీరామ దంపతులు భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు. చైత్ర శుద్ధ నవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవంగా జరుగుతాయని తెలిపారు. మన మండలంలోని గ్రామాలలో సీతారామ కళ్యాణం ఉత్సవం వైభవముగా జరుపుకోవాలని ప్రజలపై సీతారామ చంద్రుడు ఆశీస్సులతో సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో ప్రజలందరికీ కలగాలని స్వామివారిని ప్రార్థిస్తూ అందరికీ శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఘనంగా వెంకటాద్రిపాలెం పాఠశాల వార్షికోత్సవ సంబరాలు


















63::::

కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 5:

మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం జనరల్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం గ్రామస్తుల ఐక్యతను కొనియాడారు. గ్రామ సమస్యలనే అధికారుల దృష్టికి తీసుకు వస్తారని వ్యక్తిగత విషయాలు అధికారుల దృష్టికి తీసుకురారని కొనియాడారు. గ్రామానికి సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపాలిటీ పరిధిలో మోడల్ విలేజ్ గా వెంకటాద్రిపాలెం అభివృద్ధి చేస్తామని అనూష తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు అంత ఘనంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం ప్రాథమిక పాఠశాల మోడల్ స్కూలుకు ఎంపిక అయినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యారంగంలో సరికొత్త సంస్కరణలు ప్రవేశపెట్టి విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ యూనిఫామ్స్ తదితర మౌలిక వస్తులను విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను బాగా చదివించాలని కోరారు. విద్యార్థులను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వెంకటాద్రిపాలెం వెల్ఫేర్ అసోసియేషన్ పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టడంపై ఎంఈఓ సుబ్బారెడ్డి ప్రశంసించారు. గ్రామస్తుల సహకారం ఉంటేనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంగా ఉంటాయని అన్నారు. వెంకటాద్రిపాలెం ప్రభుత్వ పాఠశాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ పాఠశాలల్లో మిగిలి ఉన్న ఒకవైపు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించాలని కమిషనర్ అనూషను ఎంఈఓ సుబ్బారెడ్డి కోరారు. దీంతో అనూష సానుకూలంగా స్పందించారు. వెంకటాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ తరపున జిల్లెలమూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరుగురు విద్యార్థులు ఒక్క ఉపాధ్యాయుడితో ప్రారంభమైన పాఠశాల నేడు ముగ్గురు ఉపాధ్యాయులతో సుమారు 70 మంది విద్యార్థులతో పాఠశాల అభివృద్ధి చెందిందని దీనిలో గ్రామస్తుల సహకారం ఎంతో ఉందన్నారు. ప్రస్తుతం మోడల్ స్కూల్ గా తమ పాఠశాల ఎంపిక కావడం గ్రామస్తులందరికీ ఆనందంగా ఉందన్నారు. కష్టపడే మనస్తత్వం ఉన్న ఉపాధ్యాయులు ఎవరైనా తమ పాఠశాలకు రావచ్చునని కోరారు. తమ పాఠశాలకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్న ఎంఈఓ సుబ్బారెడ్డి కి కమిషనర్ అనూషకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల నివేదికను ప్రధానోపాధ్యాయులు గల్లా వెంకట్రావు చదివి వినిపించారు. అనంతరం అతిధులను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కాకుమాని శ్రీనివాసులు, అతిథులు మాజీ ఎంఈఓ రాంబాబు, మల్లికార్జునరావు, కరుణ, ఉపాధ్యాయులు శారద, వింజం వెంకట ప్రమీల, హరిత, అంగన్వాడీ కార్యకర్త స్వాతి, వెంకటాద్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.





























# కొత్త సొలస విద్యార్థుల ఘన విజయం

## అంతర్జాతీయ రంగోత్సవంలో మెరిసిన ప్రతిభ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 5 :**

మండలానికి చెందిన కొత్తసొలస విద్యార్థులు రంగోత్సవ్ పోటీల్లో సత్తా చాటారు. ఈ ఏడాది ఫిబ్రవరి 10న జరిగిన అంతర్జాతీయ రంగోత్సవ పోటీల్లో కొత్త సొలస మండల పరిషత్ (ఏఏ) ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని పలు విభాగాల్లో తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. దీంతో పాఠశాలకి చెందిన ముగ్గురు చిన్నారులు ట్రోఫీలు, మూడు ఇంటర్నేషనల్ మెడల్స్‌తో పాటు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను సొంతం చేసుకున్నారు. వీటితో పాటు గ్లోబల్ అవార్డ్స్ కూడా లభించాయి. ఈ పురస్కారాలను పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దల చేతులమీదుగా విద్యార్థులకు ప్రదానం చేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఝున్నుసాహెబ్ తెలియజేశారు.

# కారంపూడి తహశీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి



**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 5**

వ్యవసాయ రంగ అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అనిర్వచనీయమని కారంపూడి మండల తహశీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. శనివారం కారంపూడి మండల తహశీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వేముల. శ్రీనివాసరావు, ఒప్పిచర్ల వీఆర్వో భూక్య శ్రీనివాసరావు నాయక్, వీఆర్ఏ కొమ్ము కిషోర్, చెన్నయ్య, అంజమ్మ , అటెండర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు జీవుల ఆశాజ్యోతి బాబు జగ్జివన్ రామ్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 5:**

బాపట్ల:బడుగు జీవుల ఆశాజ్యోతి డా.బాబు జగ్జివన్ రామ్ అని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు విన్నకోట సురేష్, గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలనలో అనేక విశేషమైన మార్పులు తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు పేదవాడికి అందే విధంగా కృషి చేసిన గొప్ప ఉప ప్రధానిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి అంజనేష్, తాంద్ర రాధకృష్ణ, కామిశేటి సాయిబాబు, పసుపులేటి మహేష్, దాసరి వినోద్, సంగీత ఏసోభు, కంచర్లపల్లి నరేంద్ర, కోకి రాజశేఖర్ రెడ్డి, పడమటి ధర్మారావు, చిలకల సురేంద్ర, గరిగంటి శ్రీనివాసరావు, మడసాని బాలాజీ, సాయిన రాంబాబు, సురినేని రాజేష్, గురాళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల సామాజికాభివృద్ధికి పరితపించిన జేబీ శ్రీధర్








## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రజాఉద్యమకారుడుని కోల్పోవటం బాధాకరం బాపట్లలో జేబీ శ్రీధర్ సంస్మరణ సభలో వక్తలు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 5:**

పీడిత ప్రజల సామాజికాభివృద్ధి కోసం అనునిత్యం తపించిన వ్యక్తి కామ్రేడ్ జేబీ శ్రీధర్ అని అతని మరణం సీపీఐ పార్టీకి పేదబడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. బాపట్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో శనివారం సీపీపీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ శ్రీధర్ సంస్మరణ సభ సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శులు సీహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పలువరు జేబీ శ్రీధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కె.రామకృష్ణ మాట్లాడుతూ జేబీ శ్రీధర్ నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడే వ్యక్తిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు చేశారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా సీపీఐ సమాజంలో అణగారిన వర్గాల తరుపున పోరాడుతూనే ఉంటుందన్నారు. సమాజంలో మార్పుల కోసం పేద ధనిక తారతమ్యాలు పోయేంత వరకు ఎర్రజెండ నిలబడే ఉంటుందన్నారు. దేశంలో 144 కోట్ల జనాభా ఉంటే కేవలం 1 శాతం జనాభా వద్ద 40.01 శాతం సంపద ఉందన్నారు.ఈ విధానం మార్పు కోసం కృషి చేయాల్సిన ఆవశ్యతక ఎంతైన ఉందన్నారు. దేశ స్వాతంత్ర కోసం అన్నీ కులాలు మతాలకు చెందిన వ్యక్తులు పాల్గొంటే నేడు ముస్లీం,క్రైస్తవులను రెండవ శ్రేణి పౌరులుగా చూస్తున్నారన్నారు. ఈ వ్యవస్థలో మార్పు రావాలన్నారు. కుల మత వర్గ భేదాలు లేకుండా సమానమైన ప్రాతిపదిక గౌరవం ఉండాలని మనిషిని మరో మనిషి దోపిడి చేయలేని సమసమాజన స్థాపనకు సీపీఐ ఎప్పుడూ గొంతెత్తి ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. ఐదు దశాబ్ధాల పాటు సీపీఐ ప్రజా సంఘాల్లో కామ్రేడ్ జేబీ శ్రీధర్ క్రియాశీలకంగా వ్యవహరించి ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలో ప్రజా ఉద్యమకారుడుగా పోరాటాలు ముందుండి నడిపారన్నారు. జేబీ శ్రీధర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన సమాజన నిర్మాణం కోసం ముందుకు సాగాలన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడూతూ ప్రజా ఉద్యమకారుడు శ్రీధర్‌ను కోల్పోవటం బాధాకరం అన్నారు. శ్రీధర్‌తో నా రాజకీయ జీవంతంలో ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయన్నారు. సిద్ధాంతాల కోసం కష్టమైన నష్టమైన ధైర్యంగా ముందు ఉండేవారన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి అనునిత్యం పోరాటం చేసి సమస్యల పరిష్కారం జరిగే వరకు నిష్క్రమించేవారు కాదన్నారు. చాలామంది సిద్ధాంతాలను పక్కదోవ పట్టించి డబ్బులు సంపాదించిన మనుషులను ఈ సమాజంలో చూశానని జేబీ శ్రీధర్ సిద్ధాంతాన్ని ఎప్పుడు అమ్ముకోలేదన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజలతో అతని స్నేహం ఎక్కువగా ఉండేదన్నారు. సీపీఐ పార్టీ సిద్ధాంతాలు పట్ల ఆకర్షితులై బాపట్ల వచ్చి దశాబ్ధాల పాటు పేదప్రజలు,కార్మికులు,అణగారిని ప్రజలకు మంచి జరగాలని తపించేవారన్నారు. శ్రీధర్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాని ఎమ్మెల్యే వేగేశన తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో జేబీ శ్రీధర్ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడేవారన్నారు. బాపట్ల కేంద్రంగా అనేక కార్మిక యూనియన్లు ఏర్ర టవళ్ల యూనియన్ స్థాపించి కార్మికుల హక్కుల కోసం ఉద్యమించారన్నారు. యనాదులు, మత్స్యకారులు, పేదవారు,కష్టజీవులు, దళితులు కులమత ప్రాంతాల బేధం లేకుండా సమస్య ఏదైనా అన్యాయంపై గొంతొత్తి నినదించారన్నారు. శ్రీధర్ చనిపోయేంత వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నిరాడంబరమైన జీవనం గడిపి సొంత ఇళ్లు కూడా లేని కమ్యూనిస్టు జేబీ శ్రీధర్ అన్నారు. ప్రజాప్రయోజనాలే జీవనంగా ప్రజలే కుటుంబంగా భావించిన జేబీ శ్రీధర్ మరణం పార్టీకి బాపట్ల పేద ప్రజలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గా భవాని, దళిత హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగురి రాధాకృష్ణమూర్తి, సీపీఐ ప్రకాశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, సిపిఎం జిల్లా నాయకులు మజుందర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి జె.రత్నకుమారి, ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి గుదే రాజారావు, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు, మత్సకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు దొనెపూడి రవికుమార్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.రామకృష్ణ, ఆరేటి రామారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిరమల ప్రకాష్ బాబు, బండారు శ్రీనివాసరావు,యాటగిరి శ్రీనివాసులు, కేఎల్‌డి ప్రసాద్, మేడా వెంకట్రావు,ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలిబాబు, సైకం రాజశేఖర్, మామిడి బత్తుల అశోక్, సన్నమూరి శ్రీనివాసరావు,ఎన్.అంజిరెడ్డి,పూర్ణ ప్యాలస్ పూర్ణచంద్రరావు, ముత్తిరెడ్డి శ్రీనివాస్, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, దుండి కనకారెడ్డి, దళిత సంఘాల నాయకులు చార్వాక, రోజన్ బాబు,పర్రె కోటయ్య,వినయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దార్శనికుడు గొప్ప రాజనీతిజ్ఞుడుబాబు జగజ్జీవన్ర రామ్

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 5 :**

భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పల్నాడు జిల్లా కలెక్టరేట్ లోని జాషువా ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు పాల్గొని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తో కలిసి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడు,దార్శనికుడు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని,బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలనీ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పలుకుల సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా



**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 5**

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఈఓపిఆర్డి ఇంచార్జ్ కసిన్య నాయక్ అన్నారు. కారంపూడి పట్టణంలో బహిరంగ చెత్త వేసే ప్రదేశాలలో శనివారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను బయట వేయకుండా, ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ ట్రాక్టర్ లో వ్యర్థాలు వేయాలని సూచించారు . అయితే కొన్ని చోట్ల ఇష్టారీతిలో రోడ్లపై చెత్త వేస్తున్నారు. ఇలా తరచూ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పరిసర ప్రాంతాల్లో చెత్త వేస్తే 500 రూపాయలు జరిమనా విధించడం జరుగుతుంది తెలిపారు. పట్టణ ప్రజలు వారి నివాసం ఉంటే పరిసర ప్రాంతాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. కావున పట్టణ ప్రజలు పంచాయతీ వారికి సహకరించి చెత్తను రోడ్డుపై వేయకుండా వారి వీధుల్లోకి వచ్చే ట్రాక్టర్ లలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కంప్యూటర్ ఆపరేటర్ కూరకుల. వెంకటేష్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్, సెక్రెటరీ షేక్ దరియావలికి యూనియన్ సభ్యులు ఘన సన్మానం...

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 5**

చిలకలూరిపేట : పట్టణంలోని ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు చేసినటువంటి అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉగాది పర్వదినం నాడు పలనాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్న ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, సెక్రెటరీ షేక్ దరియవలి కి స్థానిక కార్యాలయంలో ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు,సభ్యుల లోటు పాటు లను గమనించి ఎప్పటికప్పుడు సరిదిద్ది వారిని ముందుండి ప్రోత్సహించి,వారికి ఆపదలో నేనున్నానంటూ తన వంతు సహాయం అందిస్తూ సామాజికవేత్తగా, ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా





పనిచేస్తూ ఆపదలో ఎవరైనా కనిపిస్తే సభ్యుల సహకారంతో ఆ ఆపదను నిర్మూలించడంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా, ఎన్ని ఆటుపోటులు ఉన్న వాటిని అధికమిస్తూ, సేవా కార్యక్రమాలలో తోటి సభ్యులందరినీ కలుపుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినా మా అధ్యక్షుడికి ఘనంగా సన్మానించుకోవటం మాకెంతో ఆనందం అని తెలిపారు. ఇలాంటి నాయకుడు దొరకటం మాకు ఒక గొప్ప వరమని,వారు చెప్పిన మాట చేసిన ప్రతి పని ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ మరియు సెక్రెటరీ దరీయవలి ఇంకా మరెన్నో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, ఉన్నత పదవులు,ఉన్నత శిఖరాలను మరియు సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల చందు, రావిపాటి రాజా, నాదెండ్ల సుందర బాబు, పెనుమల మనోహర్, కొండెపాటి రమేష్, కొనికి సాంబశివరావు, కొమ్ము మోజేష్, నరసింహల శ్రీకాంత్, అనిల్ తదితరులు ఉన్నారు.

# జగన్ ను చుట్టేస్తున్న కేసులు



**విజయవాడ, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గతంలో జరిగిన హత్య కేసులు మెడకు చుట్టుకునేలా ఉన్నాయి. ఒకవైపు పరిటాల సునీత తన భర్త పరిటాల రవి హత్యకు కారణం జగన్ అని ఆరోపించడం సంచలనం కలిగించింది. రెండు దశాబ్దాల క్రితం జరిగిన హత్య కేసులో జగన్ ప్రమేయం ఉందని ఆమె చెబుతూ హంతకులకు జగన్ ప్రోద్బలం ఉందని పరిటాల సునీత తెలిపారు. జగన్ సహకారంతోనే తన భర్త పరిటాల రవి హత్య జరిగిందన్న ఆరోపణలతో ఫ్యాన్ పార్టీ కొంత ఉక్కపోతకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పరిటాల రవి 2005లో హత్యకు గురయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంటే 2025 లో పరిటాల సునీత జగన్ ప్రమేయం ఉందని ఆరోపించడం ఏంటని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.. పరిటాల రవి హత్య జరిగిన సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హత్యపై నాడు సీబీఐ విచారణకు కూడా ఆదేశించడానికి సిద్ధమయ్యారని వైసీపీ నేతలు వాదిస్తున్నారు. హత్యపై తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, వారు విచారణ జరిపినా అసలు నిజం వెలుగు చూసి ఉండేదని చెబుతున్నారు. కానీ రెండు దశాబ్దాల తర్వాత ఇలాంటి ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేస్తున్నారు. అయితే సునీత చేసిన వ్యాఖ్యలు కొంత జగన్ తోపాటు పార్టీని కూడా ఇబ్బందిపెట్టేవే. ఇప్పటికీ పరిటాలకు వీరాభిమానులున్నారు. ముఖ్యంగా రాయలసీమలో రవి ప్రభావం అనేక నియోజకవర్గాల్లో ప్రభావం చూపే అవకాశముంది.మరోవైపు వైఎస్ వివేకానందరెడ్డి హత్య పై కూడా స్వయంగా సోదరి వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. జగన్ పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అవినాష్ రెడ్డిని దోషిగా చూపుతూ ఆమె ఇచ్చిన ప్రకటనలు పార్టీకి ఇబ్బంది కలిగించేలా కనిపిస్తున్నాయి. వైఎస్ వివేకా మర్డర్ జరిగి కూడా ఆరేళ్లుదాటిపోయింది. సీబీఐ విచారణ కూడా చేపట్టింది. అయినా ఇంత వరకూ హత్యకు జరిగిన కారణాలను ఎవరూ గుర్తించలేకపోయారు. ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయినప్పటికీ, అన్నీ వేళ్లూ జగన్ నివాసం వైపు చూపుతున్నాయి. అవినాష్ రెడ్డిని జగన్ రక్షించడం వల్లనే కేసుల నుంచి తప్పించుకోగలిగారని వైఎస్ షర్మిల పరోక్షంగా విమర్శలను ఎక్కుపెట్టడం చర్చనీయాంశమైంది.అవినాష్ రెడ్డి కారణంగా సునీతకు ఆమె పిల్లల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోవడంతో పాటు దర్యాప్తు అధికారులను కూడా బెదిరించడం అవినాష్ రెడ్డి కే చెల్లుతుందని, అయినా అవినాష్ రెడ్డి బెయిల్ పై బయట తిరుగుతున్నారని వైఎస్ షర్మిల అంటున్నారు. పేరుకు అవినాష్ రెడ్డి పేరును ప్రస్తావించినా పరోక్షంగా జగన్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ వివేకా హత్య కేసులో జగన్ ను ప్రజల ముందు దోషిగా పెట్టే ప్రయత్నం షర్మిల చేస్తుందని ఇట్టే అనుకోవాలి. ఇప్పుడు ఈ రెండు హత్య కేసులు జగన్ ను చుట్టుముట్టాయని చెప్పాలి. వేర్వేరు హత్య కేసులయినా జగన్ కు రాజకీయంగా కొంత ఇబ్బందికరమైన వాతావరణం అనే చెప్పాలి.

**షర్మిల తీవ్ర విమర్శలు**

వైఎస్ జగన్ పై సోదరి షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. సరస్వతి పవర్ షేర్ల అవగాహన ఒప్పందంపై స్వయంగా సంతకం చేసిన జగన్ ఇప్పటి వరకూ ఆస్తి ఇవ్వలేదని అన్నారు. తల్లి విజయమ్మకు సరస్వతి పవర్ షేర్లను గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చారని, ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించి జగన్ తల్లిని కూడా మోసం చేశారని మండిపడ్డారు.స్వయంగా తల్లిని మోసం చేసిన కొడుకుగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్న షర్మిల తల్లిపై కేసు వేసిన కుమారుడిగా, మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసిన మామగా ఆయన హిస్టరీలో మిగిలిపోతారని అన్నారు. జగన్ కు ఎంత మేరకు విశ్వసనీయత ఉందో తెలుసుకోవాలని వైసీపీ నేతలకు షర్మిల కోరారు. జగన్ నమ్మదగిన నేత కాదని షర్మిల పేర్కొన్నారు.

# 19న అవిశ్వాస తీర్మానం

**విశాఖపట్టణం, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
విశాఖ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అవిశ్వాస తీర్మాన రాజకీయం అనేక మలుపులు తిరుగుతోంది. ఇప్పటివరకు ఒక ఎత్తు.. ఇకనుంచి మరో ఎత్తు అన్నట్టు పరిస్థితి ఉంది. అవిశ్వాస తీర్మానం గెలిచేందుకు అవసరమైన వ్యూహాన్ని టిడిపి కూటమి అనుసరిస్తుంది. అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధపడుతోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందు జాగ్రత్త చర్యగా తమ కార్పొరేటర్ లను సేఫ్ జోన్ లోకి పంపింది. బెంగళూరు శిబిరానికి తరలించినట్లు తెలుస్తోంది. మరోవైపు జనసేన సైతం తాజాగా జాగ్రత్తలు పడినట్లు సమాచారం. టిడిపి సైతం తమ కార్పొరేటర్ లను ఏకంగా దేశం దాటించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోందిగ్రేటర్ విశాఖలో 98 డివిజన్లు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 58 చోట్ల విజయం సాధించి గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. 29 స్థానాలతో ద్వితీయ స్థానంలో నిలిచింది తెలుగుదేశం పార్టీ. జనసేన నుంచి ముగ్గురు గెలిచారు. వామపక్షాలతో పాటు బిజెపి ఒక్కో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఓ అయిదు చోట్ల ఇండిపెండెంట్ ల సైతం గెలుపొందారు. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన

తర్వాత చాలామంది కార్పొరేటర్లు గుడ్ బై చెప్పారు. టిడిపి తో పాటు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆ పార్టీ బలం తగ్గింది. అదే సమయంలో జనసేన బలం 11 కు పెరిగింది. ఓ పదిమంది వరకు తెలుగుదేశం పార్టీకి జై కొట్టారు. మరో 12 మంది వరకు ఎక్స్ ఆఫీసుయో సభ్యులు ఉన్నారు. దీంతో సునాయాసంగా గ్రేటర్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని భావిస్తోంది టిడిపి.ఈ నెల 19న జీవీఎంసీలో మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెడతారని తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. కూటమికి సరిపడినంత బలం లేదని వైసీపీ చెబుతోంది. తమ పార్టీ కార్పొరేటర్లు తమ శిబిరంలోనే ఉన్నారని చెప్పుకొస్తోంది. అయితే నాలుగు దశాబ్దాల తర్వాత మేయర్ పీఠం టిడిపికి వస్తుండడంతో ఆ పార్టీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. రెండు రోజుల కిందట ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనకు వచ్చారు నారా లోకేష్. ఆ సమయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. అందుకే టిడిపి నేతలు ఒక వ్యూహం ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ కార్పొరేటర్ లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.ఇంతవరకు జనసేనకు ఉన్న కార్పొరేటర్ల బలం 11. జనసేన ఇంతవరకు వారిని ఎటువంటి శిబిరాలకు తరలించలేదు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల

నేపథ్యంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు ఉన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా జనసేన కొత్త షరతు పెడుతోంది. మేయర్ పదవి టిడిపి తీసుకుంటే.. ఏకైక డిప్యూటీ మేయర్ పదవిని తమకు విడిచి పెట్టాలని జనసేన డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే విషయంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా మాట్లాడారు. డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆ రెండు పార్టీల మధ్య గొడవ జరుగుతోందని చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పోస్టులను సైతం తామే పదిలం చేసుకుంటామని.. అవిశ్వాస తీర్మానాన్ని ఓడించి తీరుతామని ఆయన నమ్మకంగా చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# స్టీల్ ప్లాంట్ నుంచి 3,823 ఉద్యోగులు తొలగింపు

## సమ్మెకు సిద్ధమౌతున్న కార్మిక సంఘాలు




**విశాఖపట్టణం, ఏప్రిల్ 5, పెన్ పవర్:**
వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు విషయంలో యాజమాన్యం వెనక్కి తగ్గడం లేదు. దశలవారీగా తొలగిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు దశల్లో 2,603 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించారు. ఇప్పటకే 1,223 మంది పర్మినెంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ తీసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ -ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ పనులు చకచక జరుగుతున్నాయి. ఒకపక్క అధికార టీడీపీ నేతలు ప్రైవేటీకరణ కాదని చెబుతున్నారు. కానీ మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో చోటు చేసుకున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఉద్యోగుల తొలగింపు జరుగుతోంది. పర్మినెంట్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించే చర్యలు చేపడుతున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలకు 1,400 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాలని, అలా ఏడాదికి 5,600 మంది ఉద్యోగులను తొలగించాలని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగానే గతంలో 1,100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించగా, తాజాగా మరో 1,503 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను ఇంటికి పంపారు. మరో 440 మంది కాంట్రాక్ట్ కార్మికులను రెన్యూవల్ చేయకుండా బయట ఉంచారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని రీజినల్ లేబర్ కమిషనర్ వద్ద చర్చలు కొనసాగుతున్నాయి.ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి యాజమాన్యంపై రోజు రోజుకు పెరుగుతున్న ఒత్తిడి కారణంగా.. ప్రతిరోజూ వందల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగిస్తున్నారు. మొదటిలో మెడికల్ ఫిట్‌నెస్ లేనివారిని, 55 ఏళ్ల పైబడినవారిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. స్టీల్‌ప్లాంట్‌లో దాదాపు 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, దాదాపు 10,000 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 2,603 మందిని తొలగించారు. పర్మినెంట్ ఉద్యోగుల్లో 1,223 మంది వీఆర్ఎస్ తీసుకున్నారు.ఇలా దశలవారీగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, పర్మినెంట్ ఉద్యోగులు సంఖ్యను తగ్గిస్తున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గుదల స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం చూపుతుందని, ఇప్పటికే సెయిల్‌తో పోల్చితే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఉద్యోగులను తగ్గించడంతో మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె సైరన్ మోగింది. ఈనెల 16 నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. మొత్తం 15,000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లనున్నట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చే వరకు సమ్మె చేపట్టాలని నిర్ణయించింది. సమ్మెకు ముందుగా శనివారం కూర్మన్నపాలెంలో భారీ రాస్తారోకో చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న రీజనల్ లేబర్ కమిషనర్‌తో మరోసారి చర్చలు జరపాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. అనంతరం సమ్మెలోకి కాంట్రాక్ట్ ఉద్యోగులు వెళ్లనున్నారు

## ట్రంప్ దెబ్బకు రొయ్యలు ఫట్



**ఏలూరు, ఏప్రిల్ 5, పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అమెరికాకు మనదేశం నుంచి కొన్ని కోట్ల రూపాయల సముద్ర ఆహారం ఎగుమతి అవుతుంది. ట్రంప్ వీటిపై కూడా 27.83 శాతం సుంకాలు అమలు చేసే అవకాశం ఉంది.దీంతో అమెరికాలో రొయ్యల ధర పెరుగుతుంది. మనదేశం నుంచి వాటి ఎగుమతులు తగ్గే అవకాశం ఉండడంతో ఇక్కడ రొయ్యల ధరలు తగ్గుతాయి. దీంతో రొయ్యల వ్యాపారంలో ఉన్న వారి ఆదాయం తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో దీని ప్రభావం అప్పుడే పడింది.
ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లాలో కిలో రొయ్యల ధర రూ.40కి దిగజారింది. మనదేశం నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యే మాంస ఉత్పత్తుల్లో రొయ్యలు మూడవ స్థానంలో ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అత్యధికంగా 1.20 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు.ఇక్కడ ప్రతి ఏడాది 4 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుంది. అందులో ఏకంగా, 3.5 లక్షల టన్నులు విదేశాలకు ఎగుమతి చేస్తారు. అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో దీనిపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం 100 కౌంట్ రొయ్య ధర కిలో రూ.240. ఆ మరుసటి రోజే రూ.200కి పడిపోయింది.మామూలుగా 40, 30, 20 కౌంట్లు ఉండే రొయ్యలనే యూఎస్‌కు పంపుతారు. ట్రంప్ విధించిన సుంకాలను వంకలుగా చూపిస్తూ వాటిపై గరిష్ఠంగా కిలోకు రూ.30-40 వరకు తగ్గించడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు

# బెయిల్ ప్రదక్షిణలు...

**విజయవాడ, ఏప్రిల్ 5, పెన్ పవర్:** ఏపీలో వైసీపీ నేతలకు అరెస్ట్ భయం పట్టుకుందా.. ఒక్కో శాఖలో జరిగిన తప్పులను తోడుతున్నారా.. తాజాగా లిక్కర్ స్కామ్ అలిగేషన్స్ పీక్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇదే కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి, కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. దీంతో సీఐడీ విచారణ వేగవంతం చేస్తుందనే ప్రచారం ఊపందుకుంది. ఇటు మరో మాజీ మంత్రి కాకాణి సైతం పోలీసులకు చిక్కకుండా దోబూచులాడుతున్నారట. ఏపీలో వైసీపీ నేతలను అరెస్ట్ భయం వెంటాడుతోందనే టాక్ పొలిటికల్ సర్కిళ్లలో బిగ్ సౌండ్ చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను వెతికే పనిలో పడింది కూటమి సర్కార్. ఏ నాయకుడు ఏ చిన్న తప్పు చేసినట్టు ఆధారం దొరికినా వదిలిపెట్టడం లేదు. కూపీలాగి జైల్లో కూర్చోబెడుతోంది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నుంచి మొన్న పోసాని కృష్ణమురళి వరకు ఇదే తంతూ జరిగింది.తాజాగా ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ మళ్లీ తెరపైకి వచ్చింది. ఏపీలో వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని కూటమి సర్కార్ మొదటి నుంచి చెప్పుకుంటూ వస్తోంది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేసిందని ఆరోపిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి వేల కోట్ల రూపాయల అవినీతి చేశారని లెక్కలు బయటపెడుతోంది.అయితే మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఉచ్చు బిగుసుకునేలా ఉందనే ప్రచారం ఇప్పుడు ఊపందుకుంది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే.
దీనిపై గతేడాది సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిని విచారించారు. ఆయన ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. దీంతో తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు మద్యం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైంది. సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు కసిరెడ్డి. విచారణ జరిపిన న్యాయస్థానం కసిరెడ్డి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో కర్త కర్మ క్రియ అంతా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డే అంటూ ఒకప్పటి వైఎస్సార్సీపీ ఎంపి విజయసాయిరెడ్డి కూడా ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈకేసులో సీఐడీ వేగం పెంచుతుందనే అంచనాలు నెలకొన్నాయ్.గత ప్రభుత్వ హయాంలో భారీగా లిక్కర్ స్కామ్ జరిగిందని.. ఇది ఢిల్లీకంటే చాలా పెద్దదని టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు పార్లమెంట్‌లో ప్రకటించడం..తర్వాత హోంమంత్రి అమిత్‌షాని కలవడం కూడా గుర్తుండే ఉంటుంది. తన దగ్గరున్న ఆధారాలను కూడా ఆయన ఏపీ సీఎం చంద్రబాబుకి వివరించారు. ఈ పరిణామాలన్నీ కూడా సీఐడీ దూకుడుకు దోహదపడేలా ఉన్నాయి.ఇదిలా ఉంటే మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సైతం అరెస్ట్ భయంపట్టుకుదని ప్రచారం ఏపీ పాలిటిక్స్‌లో చక్కర్లు కొడుతోంది. నెల్లూరు క్వార్జ్ అక్రమ తరలింపు కేసులో విచాణకు రావాలని మూడు సార్లు పోలీసులు నోటీసులు ఇచ్చినా.. ఆయన విచారణకు రావడం లేదు. విచారణ మాట పక్కన పెడితే అసలు కాకాణి పోలీసులకు అందుబాటులోకి రావడం లేదు.సోషల్ మీడియాలో మాత్రం తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని పోస్టులు పెడుతున్నారు. మరోసారి కార్యకర్తలకు ఫోన్ చేసి తాను నెల్లూరులోనే ఉన్నట్లు చెబుతున్నారట. ఇలా కాకాణి ఎక్కడ ఉన్నారో క్లారిటీ ఇవ్వకుండా పోలీసులతో దోబూచులాడుతున్నారని పొలిటికల్ సర్కిళ్లలో వినిపిస్తున్న టాక్.ఏది ఏమైనా కొందరు వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. మరికొందరు నేతలు మాత్రం విచారణకు పిలిచినా రాకుండా తిరుగుతున్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఇంకెన్ని పరిణామాలు చోటుచేసుకుంటాయోనని ఉత్కంఠను క్రియేట్ చేస్తోంది

# రామయ్య ఆలయంలో వసంత పక్ష ఉత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారామచంద్ర స్వామి వారు పక్ష ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.. ఉగాది నుండి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవములు జరుగుతున్నాయి. ఈ ఉత్సవములు మొదటిగా ఉగాది నుండి నవమి వరకు మనకు వసంత నవరాత్రులు అని , రెండోది . సప్తమి నుండి పూర్ణిమ వరకు నవాహ్నిక బ్రహ్మోత్సవాలు అని ఈ రెండు కలిపి ఈ వసంత పక్ష ఉత్సవాలుగా ఈ భద్రాచల క్షేత్రంలో చేయడం అనేది సంప్రదాయం ...
బ్రహ్మోత్సవాలలో బాగంగా గరుడ పట ఆవిష్కరణ,, అగ్నిమధానం, హోమాలు నిర్వహిస్తున్నారు. ధ్వజారోహణ జరిగి ఆ గరుత్మంతుడికి నైవేద్యం పెట్టి ఆ ప్రసాదం సంతానం లేని వారికి ఇస్తే గర్భదోషాలు పోతాయి అని నమ్మకం.
కళ్యాణ క్రతువులో భాగంగా శనివారం సాయింత్రం ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి ఆదివారం ఉదయం సీతారామచంద్ర. స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు. .

# దిల్లీ హ్యాట్రిక్ విజయం.. చెన్నై హ్యాట్రిక్ ఓటమి



**హైదరాబాద్ పెన్ పవర్:**చెన్నై: ఐపీఎల్-18 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నైపై దిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. 184 పరుగుల లక్ష్యఛేదనలో సీఎస్కే 158/5 స్కోరుకే పరిమితమైంది. విజయ్ శంకర్ (69లిబీ 54 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే పోరాడాడు. రచిన్ రవీంద్ర (3), దేవాన్ కాన్వే (13), రుతురాజ్ గైక్వాడ్ (5), శివమ్ దూబె (18), రవీంద్ర జడేజా (2) పరుగులు చేశారు. ఎంఎస్ ధోనీ (30బీ 26 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) నాటౌట్‌గా నిలిచాడు. దిల్లీ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ 2, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, కుల్‌దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. దిల్లీకి ఇది వరుసగా మూడో విజయం కాగా.. చెన్నైకి హ్యాట్రిక్ ఓటమి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన దిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (77బీ 51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకంతో అదరగొట్టాడు. అభిషేక్ పొరెల్ (33బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అక్షర్ పటేల్ (21బీ 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), సమీర్ రిజ్వీ (20బీ 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (22లిబీ 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీశా పతిరన చెరో వికెట్ తీశారు.

# డుప్లెసిస్ స్థానంలో సమీర్ రిజ్వి.. సఫారీ పవర్ హిట్టర్‌పై నమ్మకం లేదా..?





**హైదరాబాద్ పెన్ పవర్:** చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య శనివారం (ఏప్రిల్ 5) మ్యాచ్ ప్రాంభమైంది. ఈ హై వోల్టేజ్ సమరంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక మార్పుతో బరిలోకి దిగుతుంది. ఓపెనర్ డుప్లెసిస్ స్థానంలో సమీర్ రిజ్వి ప్లేయింగ్ 11 లోకి వచ్చాడు. ఇక్కడ ఆసక్తికర విషయం ఏమిటంటే ఒక ఫారెన్ ప్లేయర్ స్థానంలో సమీర్ రావడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో సౌతాఫ్రికా పవర్ హిట్టర్ డోనోవన్ ఫెర్రీరా ఉన్నాడు. అంతర్జాతీయ టీ20 మ్యాచ్ లు ఆడడంతో పాటు.. ప్రపంచ టీ20 లీగ్ లు ఆడిన అనుభవం ఉంది. ఢిల్లీ సమీర్ రిజ్వికి అవకాశం ఇవ్వడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే అతను కూడా మెరుపులు మెరిపించగలడు. పైగా ఇండియా ప్లేయర్ కు అవకాశమిస్తే భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. సమీర్ రిజ్వి ఇప్పటివరకు 10 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 115 స్ట్రైక్ రేట్ తో 60 పరుగులు మాత్రమే చేశాడు. గత సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడి ఘోరంగా విఫలమయ్యాడు. 2025 మెగా ఆక్షన్ లో ఈ యువ బ్యాటర్ ను రూ. 95 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. ఈ మ్యాచ్ లో రిజ్వి ఎంతవరకు ప్రభావం చూపిస్తాడో చూడాలి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బ్యాటింగ్ చేస్తుంది. ప్రస్తుతం 13 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. రాహుల్ (49), రిజ్వి(7) క్రీజ్ లో ఉన్నారు. అభిషేక్ పోరెల్ (33), అక్షర్ పటేల్ (21) పర్వాలేదనిపించగా.. జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ డకౌటయ్యాడు. చెన్నై బౌలర్లలో జడేజా, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.

# నెక్స్ట్ మ్యాచ్ కు కూడా రోహిత్ శర్మ డౌటే?



- ఐపీఎల్ లో పేలవ ప్రదర్శనతో నిరాశ పరుస్తున్న రోహిత్
- గాయం కారణంగా నిన్నటి మ్యాచ్ కు దూరం
- కొన్ని రోజులు విశ్రాంతిని ఇవ్వాలని నిర్ణయించామన్న హెడ్ కోచ్ జయవర్ధనే

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ తన పేలవ ప్రదర్శనతో అందరినీ తీవ్ర నిరాశకు గురి చేస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచ్ లలో 0, 8, 13 పరుగులు మాత్రమే చేశాడు. మొన్న లక్నోతో జరిగిన మ్యాచ్ లో రోహిత్ ఆడలేదు. టాస్ సమయంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ... గాయం కారణంగా రోహిత్ ఆడటం లేదని ప్రకటించాడు.
మొన్నటి మ్యాచ్ కు ముందు ఒక వీడియో వైరల్ అయింది. ప్రాక్టీస్ సమయంలో రోహిత్ మోకాలిపై బంతి తగిలినట్టు వీడియోలో కనిపించింది. మ్యాచ్ తర్వాత ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ జయవర్ధనే మాట్లాడుతూ... రోహిత్ కు మోకాలి దగ్గర గాయమయిందని చెప్పారు. రోహిత్ కు కొన్ని రోజులు విశ్రాంతిని ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.వరుసగా విఫలమవుతున్న రోహిత్ ను మూడో మ్యాచ్ లో ఇంపాక్ట్ ప్లేయర్ గా తీసుకొచ్చారు. నాలుగో మ్యాచ్ లో పక్కన పెట్టేశారనే ప్రచారం కూడా జరుగుతోంది. రోహిత్ కు కొన్ని రోజులు విశ్రాంతిని ఇస్తామని జయవర్ధనే చెప్పడంతో... తదుపరి మ్యాచ్ లో కూడా రోహిత్ ఆడటం అనుమానంగానే కనిపిస్తోంది.

# నేచురల్ స్టార్ కి భన్సాలీ ఆఫరా?



నేచురల్ స్టార్ నానికి భన్సాలీ ఛాన్స్ ఇచ్చాడా? నాని సైతం ఆఫర్ పట్ల పాజిటివ్ గా ఉన్నాడా? అంటే అవుననే ప్రచారం బాలీవుడ్ మీడియాలో మొదలైంది. వివరాల్లోకి వెళ్తే ప్రస్తుతం రణబీర్ కపూర్ హీరోగా సంజయ్ లీలా భన్సాలీ %-%లవ్ అండ్ వార్%-% చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా అలియాభట్ నటిస్తోంది. పెళ్లైన తర్వాత ఇద్దరు కలిసి నటిస్తోన్న మరో క్లాసిక్ లవ్ స్టోరీ ఇది.
బన్సాలీ మరోసారి అద్భుతమైన ప్రేమ కథనే వెండి తెరపై ఆవిష్కరిస్తున్నాడనే ప్రచారం పీక్స్ లో జరుగుతోంది. ప్రేమికుల హృదయాల్ని పిండేసే సన్నివేశాలు ఎన్నో ఉండబోతున్నాయని...కొన్ని సన్నివేశాలు వాస్తవ జీవితంలో చోటు చేసుకున్న వాటినే తీసుకుంటున్నట్లు కూడా ప్రచారంలో ఉంది. తాజాగా ఇదే సినిమాలో నేచురల్ స్టార్ నానిని కూడా భాగం చేయాలని బన్సాలీ ప్లాన్ చేస్తున్నాడు.ఓ కీలక పాత్ర కోసం రంగంలోకి దింపాలని ట్రై చేస్తున్నాడుట. సినిమాలో నానికి హీరోయిన్ కూడా ఉంటుం దిట. కథలో భాగంగా ఇద్దరూ భార్య భర్తల పాత్రలు పోషిస్తున్నారుట. ఈ జోడికి కూడా ఫ్లాష్ బ్యాక్ లో ఓ స్ట్రాంగ్ లవ్ స్టోరీ ఉంటుందట. ఈ పాత్రలకు బాలీవుడ్ హీరో, హీరోయిన్లు కంటే సౌత్ వాళ్లు అయితే పక్కాగా అడెప్ట్ చేసుకుంటారనే ఆలోచనలో భాగంగా నాని పేరు తెరపైకి వచ్చింది. అలాగే హీరోయిన్ గా కూడా సౌత్ భామనే తీసుకోవాలనుకుంటున్నారుట.తొలుత ఈ పాత్ర కోసం బన్సాలీ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని అనుకున్నాడుట. కానీ బన్నీ పాన్ ఇండియా మాస్ క్రేజ్ నేపథ్యంలో ఆయన ఒప్పుకుంటాడా? లేదా? అన్న సందిగ్ధంలో భాగంగా నానినే అప్రోచ్ అవుతున్నట్లు తెలిసింది. మరి నాని ఈ ఛాన్స్ తీసుకుంటాడా? లేదా? అన్నది చూడాలి.



స్రవంతి చొక్కరపు సొగసైన నీలం మరియు పసుపు గౌను



రలతో పాయల్ ప్రేమ వ్యవహారం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com